Morning Edition

ఇత్తడి తీగ
జపానులో చేయబడినది
CHIMANLAL VADILAL & Co.,
80, Abdul Rehman St.
Bombay 3.
ఇంకను బోల్టులు, నట్లు, రివెట్లు, తీగల
గూడ దొరకును.
టాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

ఆంధ్రపత్రిక

"స్వగతి"
ప్రతిశుక్రవారం వెలువడు జాతీయ వారపత్రిక
సంపాదకుడు:
శ్రీ భుజంగరావు చంద్రమౌళీశ్వరరావు, బి. ఏ.
రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలను
ప్రజాస్వామ్యదృష్టిలో వివరిస్తుంది.
ప్రజలకు సరిపోవు లోపజూపుతుంది
ఆగస్టు 15 నుంచి ప్రారంభం
చందాసంవత్సరానికి రు 6/- ఆరునెలలకు రు 3/4/0
ప్రతిదోటా ఏడెంట్లు కావాలె
కార్యాలయం: వరంగల్లు, N. S. R.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 126 FRIDAY 5th AUGUST 1949 వెల ఒకఅణా { Founder: K.NageswaraRao

1951లోపుగా మూడుదఫాలలో దాదాపు 18 కోట్ల పౌనుల విడుదల

స్టర్లింగ్ బాకీ ఒప్పందం: ఆర్థికమంత్రి డా॥ జాన్ మత్తయి వివరణ

కేంద్రనిధినుండి దాదాపు 14 కోట్ల డాలర్ల సేకరణకు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 4: లండనులో ఈ మధ్య జరిగిన ఇండో-బ్రిటిషు స్టెర్లింగు ఒప్పందం నేడు ప్రకటితమైంది. నేడు ఇచ్చట జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో డా॥ జాన్‌మత్తాయ్ ఒడంబడిక వివరాలను వెల్లడిచేశారు.

ఈ ఒడంబడిక ప్రకారం 1948-49 సంవత్సరానికిగాను ఈ సంవత్సరం మనకు 8 కోట్ల పౌన్ల స్టెర్లింగు విడుదలమై లభిస్తుంది. ఇది కాకుండా 1949-50; 1950-51 సంవత్సరాలలో ఏటా విడుదల కావలసివున్న ప్రతి 40 మిలియన్ల స్టెర్లింగు మొత్తాన్ని 50 మిలియన్ల డాకా పెంచడానికి గూడా బ్రిటన్ ఈ ఒప్పందం ప్రకారం అంగీకరిస్తుంది.

భారతదేశం 11 వ నెంబరు జనరల్ లైసెన్సు రద్దుచేసింది గనుక, ఆ లైసెన్సు రద్దు కాకముందు ఇతర దేశాలకు ఇవ్వతలేని బాకీలను తీర్మానం చేసేనిమిత్తం ఈ అదనపు మొత్తం వినియోగమౌతుందని ఈ ఒడంబడికలో ఊటంకించబడివుంది.

పోతే మారకం ఏర్పాట్ల విషయంలో ఇండియా తాను ఎగుమతులవల్ల కూడ పెట్టుకొన్న దానితో ప్రమేయం లేకుండా డాలర్ ప్రాంతపు దిగుమతులలో 4వ వంతు తగ్గించుకోవలసి వుంటుంది. కాని అంతర్జాతీయ బ్యాంకువారు పునరావాస, పునర్నిర్మాణ కార్యకలాపాల నిమిత్తం, అప్పు గనుక ఇస్తే, దాని సహాయంతో ఏర్పాటు చేసుకొన్న దిగుమతులకు దీనికి ఏమీ సంబంధం లేదు.

అంటే మొత్తంమీద ఈ ఒప్పందం ప్రకారం ఇండియా కేంద్రడాలర్ రిజర్వు నండి పూర్వంలాగా 60 మిలియన్లు కాక, 140 మొదలు 150 మిలియన్ల డాకా తీసుకో గలుగుతుంది.

మత్తాయ్ వెల్లడిచేస్తూ ఈ ఒప్పందం మూలంగా మనకు పెద్దమొత్తాలు విడుదల అయ్యేసావకాశం ఏర్పడటమే కాకుండ, మారకం ఏర్పాట్లు విషయంలో పూర్వం మనపట్ల అనువర్తింప చేస్తూవస్తున్న సర్వమైన నిర్బంధాలు తొలగిపోయినాయి అని అన్నారు.

ఈ ఏడు ఇండియా బ్రిటన్‌లమధ్య జరిగిన ఈ ఒప్పందం పూర్తి పాఠం ఇలా వున్నది:-

1948లో స్టెర్లింగ్ విడుదలనుగూర్చి ఇండియా బ్రిటన్‌లమధ్య ఒక ఒడంబడిక జరిగింది. ఈ ఒప్పందంలో జూన్ 1951 నాటితో అంతమయ్యే మూడు సంవత్సరాల వ్యాప్తిలోను ఎంత మొత్తం విడుదల చేయగలసింది నిర్ణయమైంది.

1948 సంవత్సరారంభంలో ఇండియా చేతనబంకలో సెంబరు ఖాతాలోవున్న 80 మిలియన్ల స్టెర్లింగు 1949సంవత్సరానికినిల్వ ఉంచబడింది.

ఇది కాకుండా ఈ సంవత్సరమున్నూ తచ్చే సంవత్సరమున్నూ సాలువారీగా విడుదల కావలసి వున్న 40 మిలియన్ల స్టెర్లింగు మొత్తాన్ని గూడా విడుదల చేస్తారు.

ఆ ఒప్పందంలో మారకం ఏర్పాట్లు 1949 జూన్ తో ఆఖరయ్యే 12 నెలలకు మాత్రమే జరిగాయి. ఈ కాలానికి గాను 15 మిలియన్ల స్టెర్లింగ్ లభిస్తుంది. అంటే

(3 వ పేజీ చూడుడు)

1952 కి తుంగభద్ర ప్రాజెక్టునుండి నీటిసరఫరా

హైద్రాబాద్ పబ్లిక్‌వర్క్సుశాఖ ప్రకటన

హైద్రాబాద్, ఆగస్టు 4: తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం చురుకుగా సాగుతున్నది. 1952 నాటికి దీనినుండి వ్యవసాయానికి నీరు సరఫరా కాగలదు. ఆ మరుసటి సంవత్సరమే డాము అన్నివిధాలా సంపూర్ణంగా నిర్మించబడడం జరుగగలదు. అని హైద్రాబాద్ ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు శాఖవారు నేడొక ప్రకటన చేశారు.

డాము కంట్రోలు సమస్యకు సంబంధించిన అపోహలను విస్పష్టంచేస్తు, తుంగభద్రా డామును మద్రాసు, హైద్రాబాద్ ప్రభుత్వాలు రెండుకలసి సమష్టిగానిర్మించుతున్నాయనీ, దీనిని ఎవరో ఒక్కరే కంట్రోలు చెయ్యటం అన్న ప్రసక్తిలేదనీ ఆ ప్రకటనలో తెలియజేయ బడింది.

భారత ప్రభుత్వగనుల మంత్రి ఎన్. వి. గాడ్గిల్ ప్రాజెక్టును దర్శించినప్పుడు పని చురుకుగా సాగటానికి కొన్ని సూచనలు చేశారు. ఇవి ఉభయ ప్రభుత్వాలచే ఆమోదించ బడినాయి.

ఆహార సలహా సంఘాలు

హైద్రాబాద్, సికంద్రాబాద్ నగరాలలో పనిచేస్తున్న ఆహార సలహా సంఘాలలో స్త్రీలకు కూడ ప్రాతినిధ్య మివ్వటానికి హైద్రాబాద్ ప్రభుత్వం నిర్ణయించింది.

కాంగ్రెస్ కార్యవర్గసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 4: కాంగ్రెస్ కార్యవర్గసభ రేపుసాయంకాలము 3గంటలకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ నివాసంలో సమావేశమవుతుందని ఎ. ఐ. సి. సి. కార్యాలయము నేడు ప్రకటించెను.

ఎక్స్‌ప్రెస్‌పై కమ్యూనిస్టులదాడి

మానుకోటవద్ద సంఘటన

మహబూబాబాద్, ఆగస్టు 3: మానుకోట, కేసముద్రం మధ్య ఈ రోజున గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌పై సాయుధ కమ్యూనిస్టులు కాల్పులు చేశారు. తత్ఫలితంగా ఒక రైల్వే పోలీసుకు గాయాలు తగిలినవి. పెద్దగా అల్లరులేమీజరుగలేదు. గాయపడినపోలీసును వెంటనే ఆస్పత్రికి చేర్చారు.

స్విట్జర్లాండు వార్షికోత్సవం గత సోమవారంనాడు జరిగిన సందర్భంలో ఇండియాలోని స్విస్ ప్రతినిధి గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారికి స్వాగతమిస్తున్నప్పటి ఛాయాపటం. ఈ వుత్సవమునకు భారత ప్రధాని కూడా విచ్చేశారు.

చైనా అంతర్యుద్ధం

హూనాన్ రాజధాని చాంగ్షా కమ్యూనిస్టు సేనల వశం

కాంటన్, ఆగస్టు 4: హ్యూనాన్ రాజధాని, చైనా జాతీయవాది సైన్య స్థావరం చాంగ్షా గతరాత్రి కమ్యూనిస్టుల వశమైపోయింది.

హాంకాంగ్‌నుంచి వెబురడే పన్‌పై అనే పత్రిక ఈ వార్తను ప్రకటించింది. ఇది కమ్యూనిస్టులపట్ల సానుభూతి గల పత్రిక.

నగర రక్షణ సైన్యాధిపతి యుద్ధ విరమణోత్తరువు జారీచేసి, ప్రాంతీయ శాంతి సమాధానంకోసం ప్రయత్నం చేస్తున్నట్లు గూడా ఈ వార్తలు తెలుపుకున్నవి.

చాంగ్షానగరం కొంతవరకు కమ్యూనిస్టుల హస్తగతమైనట్లున నేడు కాంటన్‌లోని జాతీయవర్గాల వారుగూడా అంగీకరిస్తున్నారు.

కమ్యూనిస్టుల ఎత్తుగడలు

కాంటన్, ఆగస్టు 3: చైనా అంతర్యుద్ధంలో ప్రస్తుతం ఏర్పడివున్న స్థితిలో భావం కమ్యూనిస్టుల ఎత్తుగడలలో ఒక భాగమేగాని, అంతకుమించి మరేమీ కాదని చైనా సైనికపరిశీలకులు వాకొంటున్నారు.

షాంఘైమీద, హాంకౌమీద పెద్ద ఎత్తున దాడులు ప్రారంభించే ముందుగూడా కమ్యూనిస్టులు ఇప్పటికిమల్లే నిమ్మకు నీరుఎత్తినట్లు వూరుకున్నారని వీరు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం కియాంగ్సీ, హ్యూనాన్ రాష్ట్రాలలో కమ్యూనిస్టు సైన్యాల సంచలనం పంకచూస్తే, వీరు కాంటన్-హాంకౌ, హ్యూనాన్-కియాంగ్సీ రైలుమార్గాలకును ఒకదానితో ఒకదానికి సంబంధంలేకుండా చేద్దామనే ప్రయత్నంలోవున్నట్లే వ్యక్తమౌతున్నదని ఒక ప్రముఖ పరిశీలకుడు అన్నాడు.

భిన్‌యాంగ్ గనుక కమ్యూనిస్టుల వశమైతే చైనా ఆగ్నేయ భాగంలో హాంగ్యాంగ్ దగ్గరనుంచి క్వీకిన్ వరకు వ్యాపించి నడవారూపంలోవున్న కీలక భూభాగానికి ముప్పువాటిల్లుతుంది. క్వికిన్ నగరం క్యాంగ్సీరాష్ట్రి ముఖ్యపట్టణం.

కాశ్మీర్ సంధి ఒడంబడికకు రౌండ్‌టేబుల్ సమావేశం?

ఉభయపక్షాలకు మధ్యవర్తిసంఘసూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 4: కాశ్మీర్‌లో సంధిఒడంబడికను సాధించేనిమిత్తం ఉభయపక్షాలు రౌండ్‌టేబుల్ సమావేశాన్నొకదానిని జరపటం అవసరమని మధ్యవర్తిసంఘం ఇండియా, పాకిస్థాన్‌లకు ప్రతిపాదించినదనీ, ఇండియా ఆ సూచనకు అంగీకరించవచ్చుననీ తెలియచ్చినది. అయితే మొన్నకరాచీ సమావేశంలో నిర్ణయించబడ్డ యుద్ధవిరమణ పరిహద్దులనే సంధి పరిహద్దులుగా అంగీకరించమన్న ప్రతిపాదనమాత్రం ఇండియా తోసివేయగలదని తెలుస్తున్నది. కాశ్మీర్ భవిష్యత్తుపై జనవాక్యం జరపాలంటే ముందు సంధిఒడంబడిక కుదరాలి.

సమావేశంజరగటానికి ఉండే ఆటంకాల్లోకల్లా ముఖ్యమైనది - 32 వేల మంది ఆజాద్ కాశ్మీర్ సేనలను నిరాయుధులనుచేసి సైన్యాలనుపర్దుచేయాలన్న ఇండియాకోరికే. సంధిఒడంబడికకు ప్రస్తావనలు జరగటానికి ముందుగా ఇది పరిష్కారమవ్వాలని ఇండియాపట్టుదలతో ఉన్నది.

అభిజ్ఞవర్గాలను విచారించగా మధ్యవర్తిసంఘం దీనికి ఒప్పుకోవచ్చునని తెలుస్తున్నది. కాని ఇండియామటుకు కేవలం మధ్యవర్తిసంఘం తనకోరికకు అంగీకరించటంతోనే తృప్తిపడదు. ఆ అంశాన్ని అంగీకరించినట్లు పాకిస్థాన్‌కూడా లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఇండియాకోరగలదు.

కాశ్మీర్ లోయలోకి ఉత్తరదిశనుంచి శత్రువు దూకటానికి అవకాశమిచ్చే ముఖ్యస్థావరాలు ఎవరిచేతుల్లోఉండాలి అన్నది. ఒక ప్రధాన వివాదాంశం. శత్రువులు జొరబడిరాకుండా తగిన చర్యలుతీసుకునే పద్ధతిమీద ఆస్థావరాలు మధ్యవర్తి సంఘం యాజమాన్యాన ఉండటానికి ఇండియా అంగీకరించవచ్చును. సంధి నియమాలను పాకిస్థాన్ ఉల్లంఘించటం తటస్థిస్తే, ఇండియా ఎవరితోనూ ప్రసక్తి లేకుండానే స్వయంగా ప్రతిక్రియ జరిపి ఆ సైనాన్ని మధ్యవర్తి సంఘానికి తెలియ జేయ గలనని ఇండియా భావిస్తున్నది. ఉల్లంఘన జరిగితే ముందు తనకు తెలియజేయాలని మధ్యవర్తి సంఘం కోరుతున్నది. స్వ. వి.

యంగిండియా హరిజన్ పాతఫైళ్లు

అహమ్మదాబాద్, ఆగస్టు 3: నవజీవన్ ప్రెస్‌వారు త్వరలోనే యంగిండియా హరిజన్ పాతఫైళ్ళను విడివిడి వాల్యూములలో ప్రచురించబోతున్నారు. ఇందుకు సంబంధించిన నివరాన్ని త్వరలోనే ప్రకటిస్తామని నవజీవన ప్రెస్ మేనేజింగ్ ట్రస్టీ జీరంజీదేశాయ్‌గారు చెప్పారు.

విదేశ దవ్య మారకపుఖర్చు తగ్గించుకోవడమే మన ప్రధాన సమస్య

పత్రికావిలేఖరుల సమావేశంలో మత్తయ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 4: నేడిక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ భారత ఆర్థికమంత్రి డా॥ జాన్‌మత్తయి మన ప్రధాన సమస్య బ్రిటనునుంచి అధిక మొత్తాలలో స్టెర్లింగ్ పుచ్చుకొనడం కాదనీ, విదేశ మారకపు పరపతి హెచ్చించుకోవడమేనని అన్నారు. ఇండియా బ్రిటనుల మధ్య జరిగిన స్టెర్లింగు ఒడంబడిక ఫలితంగా ఇండియా విదేశీ మారకపు సమస్యకు పరిష్కారమార్గం ఏర్పడినప్పటికీ, దానితోబాటు విదేశీమారకపు ఖర్చును తీవ్రంగా తగ్గించవలసిన అవసరం కూడా ఏర్పడిందని ఆయన వివరించారు. ఎందుచేత నంటే ఇప్పటి మాదిరిగానే మనం విదేశీమారకపు ఖర్చుచేస్తూ పోయినట్టయితే కొద్దికాలంలోనే మన స్టెర్లింగు నిలవలు హరించిపోతవని ఆయన అన్నారు.

యుద్ధకాలంలో బ్రిటను ఇండియాను రక్షించిందనే సాకుతో బ్రిటనులోని కొన్ని అధికారవర్గాలవారు—వర్ధిలు వగైరాలు-స్టెర్లింగు బాకీని బ్రిటను తగ్గించి చెల్లించాలని ఆందోళన చేస్తున్నారు. ఇటువంటి వాదనలను ఇండియా ప్రతిఘటించడమేకాక, తన వాదనను నెగ్గించుకోగల స్థితిలో ఉన్నదని డా. మత్తయి ఉద్ఘాటించారు.

డాలరు పరిస్థితి గురించి డా. మత్తయి ఈవిధంగా చెప్పారు: "మనము డాలరు ఖర్చు సాధ్యమైనంత తక్కువ చేసికొనవలసి ఉన్నది. స్టెర్లింగు దేశాలన్నిటిలోకీ స్టెర్లింగు నిలవలు జాస్తిగా కలిగినది మనదేశం. స్టెర్లింగు దేశాల బలం స్టెర్లింగు ప్రాంతపు డాలరు పరపతిపై ఆధారపడి ఉన్నది. ఈ కారణంచేత స్టెర్లింగు ప్రాంతంయొక్క బలాన్ని రక్షించడం గురించి ఇండియా ఇతరదేశాలకన్న ఎక్కువ శ్రద్ధవహించవలసి ఉన్నది."

డాలరు నిలవల తగ్గుదలను అరికట్టడానికి స్టెర్లింగు ప్రాంతదేశాలు సమష్టిగా డాలరు దిగుమతులను నూటికి 25 వంతులు తగ్గించుకొంటున్నప్పటికీ, ఏ ప్రత్యేక దేశం ఎంతవరకు డాలరు దిగుమతులను తగ్గించుకోవలెనన్నది ఆ దేశంలోని జీవనప్రమాణాన్ని బట్టీ, ఆ దేశానికున్న ఆర్థిక పరపతినిబట్టీ నిర్ణయం కావాలనే సూత్రాన్ని ఇండియా ఆమోదించిందట. ఈ సూత్రాన్ని స్టెర్లింగు ప్రాంతదేశాలు తమలో తాము సర్దుబాటులు చేసికొని అమలు చేసికొంటవి. ఇప్పటికి జరిగిన ప్రధాన నిర్ణయం ఏమంటే కామన్వెల్తు కేంద్రనిధినుండి డాలర్ల తరుగుదల అరికట్టడానికిగాను డాలరు దేశాలనుంచి దిగుమతులు తగ్గించాలని. ఈ సమస్యకు సంబంధించిన పరిమితకాల, దీర్ఘకాల పథకాలనుగురించి అమెరికాలో బ్రిటిషు కోశమంత్రికిన్నీ అమెరికాకోశాధికారులకున్నూ సంప్రతింపులు జరుగుతవి. ఆ సంప్రతింపులకు ప్రాతిపదికగా కామన్వెల్తు సమావేశంలో కొన్ని సూచనలు జరిగినవి. అమెరికా పెట్టు

(3 వ పేజీ చూడుడు)

వెల్లూరు జైలు అధికారులపై కమ్యూనిస్టుఖైదీల దాడి

జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు 15 మంది వార్డర్లకు గాయాలు

మదరాసు, ఆగస్టు4: వెల్లూరు జైలులోని కమ్యూనిస్టు డిటినూలు దాడి ఫలితముగ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రిజన్సుకే గాయములు తగిలినవి. కుడి చేయి చూపుడు వ్రేలు నలిగిపోయింది. చేయిమీద లాఠీదెబ్బలు బాగా తగిలినవి. ఇంకా షుమారు 15 మంది వార్డర్లుకూడ గాయపడిరి. అందులో ఇద్దరికి ప్రమాదమైన గాయములుతగిలినవి. ఈ పోరాటములో క్రిందపడినందున ఒక డిటినూ మాత్రము గాయపడెను. డిటినూలు ఎదిరించే దృఢత్వము లో వున్నప్పటికి పరిస్థితిమాత్రం అదుపులోనే వుంది అని మదరాసు ప్రభుత్వము నేడు వెల్లూరు జైలులో కమ్యూనిస్టుల అల్లరిపై ఒక ప్రకటన చేసినది.

ప్రకటనలో ఇట్లు చెప్పబడినది. వెల్లూరు జైలులోని కమ్యూనిస్టు డిటినూలు కొంతకాలమునుండి ఎదురు తిరిగే స్వభావములో వున్నట్లు గమనించడమైనది.

1949 జులై 21 న డిటినూలు లాకప్‌లోకి వెళ్ళ నిరాకరించిరి అప్పుడు వారి స్థావరాలు శోధనచేయగ, బహుశా అధికారులను కొట్టుటకు ఉపయోగించు నిమిత్తం అయివుండవచ్చును, వారు కూర్చిన కొన్ని రాళ్ళు, ఇటుకలు బయలుపడినవి. ఈ పరికరములను తీసివేయుటకు చర్యతీసుకొనబడెనుగాని అప్పుడే వారికి ఇవ్వబడిన కుర్చీలు బల్లలు, మంచములు వగైరాలను కర్రలుగమార్చి దగ్గరవుంచుకొన్నట్లు అధికార్లు గమనించిరి. డిటినూలవల్ల వెంటనే దౌర్జన్యం జరుగనవే భయం లేనందున వారి స్వాధీనములో వున్న ఈ కర్రలను, కట్టెలను తీసివేయుటకు చర్యతీసుకోవలేదు.

సెక్యూరిటీ ఖైదీల నియమముల రూలు (15) ననుసరించి ఆయుధాలుగ వుపయోగించదగిన ఈ పరికరాలు నిషేధించబడినవి, కనుక డిటినూలు ఈ పరికరాలను వుంచుకొనుటకు, గదులలో దాచుటకు వీలులేదు. ఇదిగాక డిటినూలు ఆవరణను

(3 వ పేజీ చూడుడు)

కావలెను
ఇండియాలోని గొప్ప కాంపోజిట్ యిన్సూరెన్సు కంపెనీలలో నౌకరానికి పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖపట్టణము జిల్లాలకు, ఒరిస్సారాష్ట్రమునకు ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన జీతము, ప్రయాణఖర్చులును, లేదా అధికమైన మంచి కమీషను స్కేలున్ను ఇవ్వబడును.
పలుకుబడి గలవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను.
వివరములకు:
బాక్సు, నెం. 1169 C/O ఆంధ్రపత్రిక, మద్రాసు.

దక్షిణకొరియాసరిహద్దుప్రాంతంపై 4 వేల ఉ. కొరియా సైన్యాలదాడి

250 మంది ద. కొరియన్ సైనికులు మరణం

సియోల్, ఆగస్టు 4: నాల్గు వేల ఉత్తరకొరియాసైన్యం, ఓంజిన్ ద్వీపకల్పంవద్ద సరిహద్దుకలె దక్షిణకొరియాపై దాడిచేసినవని, దక్షిణకొరియా సైనిక కార్యాలయంవారు ప్రకటించిరి. ఓంజిన్ ద్వీపకల్పం కొరియాకు పడమటితీరాన, ఉభయకొరియాలను విభజించేసరిహద్దు గీతమీదఉన్నది.

గతరాత్రి పోరాటంలో 250 దక్షిణకొరియన్ సైనికులు హతులైనట్లుగూడా దక్షిణకొరియా సైనిక కార్యాలయంవారు తెలియజేశారు.

కమ్యూనిస్టు వ్యతిరేకకూటమి సమాలోచనలకుగాను జనరలిస్మో చాంగ్ కైషేక్ ద. కొరియాకు రేపు రానుండడం కారణంగా యీ పోరాటం ప్రజ్వలించింది.

దక్షిణకొరియా సేనకు అమెరికన్ సలహాదారుడుగా ఉన్న బ్రిగేడియర్ విలియం రాబర్ట్స్, ఓంజిన్ ద్వీపకల్పానికి అదనపు నౌకలను పంపాలా అవసరంలేదా అనే విషయమై రోజల్లా దక్షిణకొరియా రక్షణ మంత్రితో సమాలోచనలు జరిపాడని. దక్షిణకొరియా ప్రభుత్వోద్యోగి ఒకడు నల్లడించాడు.

ఉత్తరకొరియన్ సేనలు, దక్షిణకొరియా సరిహద్దుమీద మూడు ప్రాంతాలలో చొచ్చుకొని వచ్చారని యిక్కడికి వచ్చిన

(3-వ పేజీ చూడుడు)



కేశవర్ధని అ. 14; షాంపూ అ. 14 అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
లేక సౌత్ ఇండియా కెమికల్స్, ట్రాస్కోట్ రోడ్, కోయంబుత్తూరు వ్రాయండి.

గంటల పంచాంగం

విరోధి సం॥ శ్రావణ శు॥ ద్వాదశి
1949 సం॥ ఆగస్టు 5 శుక్రవారం
సు॥ ద్వాదశి రా. 12 43 మూ రా. 11-45
వర్జ్యం ప 7-45 ల 9-21 వు.
శు॥ త్రయో॥ ఆగస్టు 6 శనివారం
శ త్రయోదశి రా. 12-29 పూషా రా12-9
వర్జ్యం ప 9-31 ల 11-9 వు.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ శ్రావణ శు॥ ద్వాదశి
శుక్రవారం

జాతీయభాషా సమస్య

రాజ్యాంగ నిర్మాణ కార్యక్రమములో పెద్దల నెదుర్కొనిన కఠిన సమస్యలలో జాతీయభాష సమస్య యొకటి. గాంధిజీ హిందీ, హిందూస్థానీ లను రెండురకముల భాషలను ఉపయోగించవలె ననుటయే గాక, ఉర్దూ దేవనాగరి లిపులను వాడవలెననికూడ సూచించెను. అనేకులు ఈపద్ధతికి వైముఖ్యమును ప్రదర్శించిరి. ముస్లిములను సంతృప్తి పరచుటకే గాంధిజీ ఈ పద్ధతిని సూచించెనని, కాకపోయిన దానిలోగల అర్థము గోచరించుట లేదని అనేకులు విమర్శించియుండిరి. దేశ విభజన జరిగి, ముస్లిములకు పాకిస్థాను అను ప్రత్యేక రాజ్య మేర్పడినపిమ్మట ఈ వాదమునకు మరింత బలమేర్పడి, తీవ్రము కాజొచ్చినది. ఈ వాదము సహేతుకము కాదనుటకు వీలులేదు. ఇందువల్లనే కాక ఇతరకారణములవల్లకూడ పెద్ద నాయకులు ఒకనిర్ణయమునకు రాలేకపోయిరి. పండిత నెహ్రూ హిందీ, హిందూస్థానీ లుండవలెనను వాదము పైనే అభిమానము చూపెను. కొంతకాలముక్రింద ఒక ప్రత్యేక వ్యాసమును వ్రాసియుండెను. దానివల్ల ప్రజాదృక్పథము విశేషపరివర్తన చెందినదని చెప్పుట కష్టము. పందమంది పరిషత్తు సభ్యులు, దేవనాగరి లిపిలో హిందీని జాతీయ భాషగా నిర్ణయించవలెనని సవరణ పంపిరి. హిందీ జాతీయ సమ్మేళన యాజమాన్యమున దీనిని బలపరచుటకు వివిధ రాష్ట్ర ప్రతినిధులతో ఒక సమావేశము జరుగనున్నది కాంగ్రెసు కార్యవర్గము జాతీయభాషకు సంబంధించిన తీర్మానమును తయారు చేయు భారమును శ్రీ రాజేంద్రప్రసాదు గారికి అప్పగించినది. కాంగ్రెసు కార్యవర్గము ఈ విషయమై నిర్దిష్ట నిర్ణయమునకు రానంతవరకు పరిషత్తులో ఈ అంశమును గురించిన చర్చ రాదని తెలియుచున్నది. కార్యక్రమమును బట్టి ఈ విషయమును పరిషత్తులోని కాంగ్రెసు పక్షము 9 వ తేదీన చర్చించవలసియున్నది కాంగ్రెసు కార్యవర్గము నిర్ణయము చేయనిపక్షములో పరిషత్తులో ఈ అంశము చర్చకు రాదనినప్పుడు పరిషత్తు కాంగ్రెసు పక్షములో మాత్రము ఇది చర్చకు వచ్చునన్నవది అనుమానము. ఒకవేళ చర్చకు వచ్చినను అంత్యనిర్ణయము జరుగుననునదీ - అనుమానము. గురువారము జరుగవలసిన కార్యవర్గ సమావేశము హాయిదా పడినది.

ఈ వారములో కాక పోయినను, మరి కొద్ది కాలములో నైనను ఈ అంశము నిర్ణయము కావలసియున్నదిగ అనిర్ణయముగా వాయిదా వేయుటకు వీలులేదు. కేవలము ఉద్రేకముతోనూ, సహేతుకము కాని అభిమానముతోనూ ఈ విషయమును నిర్ణయించక, ఆధునిక పరిస్థితులను గమనించి నిర్ణయమునకు రావలెను. అసలు వాస్తవమునకు భారత దేశమునకు జాతీయభాష అనునది లేదు. దాని నిప్పుడు సృష్టించవలెను. అట్టి లక్షణములను కలిగినది ఏదైనా భాషయుండిన అది సంస్కృతము. కాని దానిని నిత్యవ్యవహారభాషగా చేయుదలచుట సాహసమే అగును. అంతర రాష్ట్రీయ, వ్యవహారములకొరకే - ప్రభుత్వమునకైనను, ప్రజలకైనను - ఒక భాష అనునది అవసరము. కొంతమంది రాజభాషను జాతీయ భాషను భిన్నము చేయదలచిరి. ప్రభుత్వమునకు సంబంధించినదివేరు, ప్రజలకు సంబంధించినదివేరని దాని తాత్పర్యము. ప్రభుత్వమునకు ఇంగ్లీషుండవలెనని, ప్రజలకు హిందీగాని, హిందూస్థానీగాని ఉండవలెనని వారియభిప్రాయము. కాని ఈ రెంటిని వేరువరుచుటలో అర్థము లేదు. ఏనాటికైనా ఈ రెంటికి ఒకే భాష కావలసియున్నది. తాత్కాలికముగ ఈ రెంటినీ విడదీయుట ఆకస్మికముగ ఇంగ్లీషును తొలగించుటవల్ల రాగల ఇబ్బందినిపట్టి అని స్ఫురించుచున్నది. అటువంటప్పుడు ఇంగ్లీషుభాషనే శాశ్వతముగ అఖిల భారత ప్రభుత్వ భాషగ నుంచుకొనవచ్చును గదా? హిందీ యని, హిందూస్థానీయని రెండు భాషలను ఏర్పరచుకొనుట అనవసరము. దేవనాగరిలిపిలో హిందీని జాతీయ భాషగ నియమించవలెనని సవరణ ప్రతిపాదించ దలచిన పరిషత్తు సభ్యులుకూడ ఇదేండ్లవరకు ఇంగ్లీషుభాష వ్యవహారములో నుండవలెననిరి. ఉన్నతవిద్యయందు ఇంగ్లీషులో ఇప్పుడప్పుడే బోధన నిలుపుటకు వీలుకాదని కేంద్ర ప్రభుత్వ విద్యా సలహా సంఘము సూచించి యుండెను. అటువంటపుడు సహేతుకముకాని జాతీయ భాష అను పేరట ఇదివరకు అమలులో ఉన్నభాషను తొలగించి కొత్తభాషను అమలు జరుపుటలో గలప్రయోజనము కనపడుటలేదు. ఇది కేవలము ఆత్మాభిమానము తప్ప వేరుకాదు. ఔత్తరాహులు హిందీని, హిందూస్థానీని జాతీయ భాషగా ఎంచి వర్ణించవచ్చును గాని, వింధ్యకు దక్షిణమున నున్నవారికి ఆ విధముగ అనుపించదు. వారికి అన్యరాష్ట్రములభాష లన్నింటివంటి దేహిందీభాషకూడ.

రాష్ట్రములకు వాస్తవముగా జాతీయభాష రాష్ట్రములో జనులు మాట్లాడు భాష. రాష్ట్రమును జాతిగా ఎంచకపోవచ్చును. భాషారాష్ట్రములు ఏర్పడిన పిమ్మట రాష్ట్రమునకు సంబంధించిన వ్యవహారములన్నియు నూ స్థానిక భాషలోనే జరుగవలెను. దానిని మాతృభాష యని, భారత దేశ మొత్తముమీద ఉపయోగించునది జాతీయభాషయని సమర్థించవచ్చును. కాని అదెంత బలహీనమైనవాదమో చెప్పనవసరము లేదు.

కాబట్టి జాతీయ భాష యను అభిమానపదమును ప్రయోగించి అనవసరఇబ్బందులను ఆహ్వానించకూడదు. అంతర రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారములనడుపుటకు ప్రస్తుత మున్న ఇంగ్లీషు భాషయున్న ప్రయోజనకరమూ, లేక జాతీయాభిమానమును పురస్కరించుకొని యే ఇబ్బందులు వచ్చినను దానిస్థానే దేశభాషలలో ఒకదానిని ఏర్పరచుట ఉత్తమమా అనునదే పరిషత్తు సభ్యులుగాని, తదితరులుగాని ఆలోచించవలసియున్నది. అంతేకాని జాతీయ భాషను నిర్ణయించుట కాదు. ఇపుడు దానిని నిర్ణయించుకొనవలసి వచ్చుటవల్ల అది ఇదివరకు లేదనితేటతెల్ల మగుచున్నది. ఈ సమస్యను నిర్ణయించునపుడు ఏభాషను భారతప్రభుత్వ భాషగా నిర్ణయించిన రాష్ట్రభాషల సాహిత్యాభివృద్ధికి దోహద మివ్వగలదోకూడ ఆలోచించవలసి యున్నది.

ఆహార విషయాలలో రాష్ట్రాలకు స్వాతంత్ర్యము

మదరాసు ఆహార మంత్రిప్రకటన

మదరాసు, ఆగస్టు 8 : 1951 సంవత్సరము దరిమిలా పరాయి దేశముల నుండి ఆహార దిగుమతులను నిలిపివేయవలెనను ఆశయమునకు భగ్నము కలుగనంతవరకు అయా పరిస్థితులను బట్టి వ్యవహరించుటకు రాష్ట్రప్రభుత్వములకు స్వాతంత్ర్యం ఇవ్వబడినది అని నేటి సాయంత్రం ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన ఆహార మంత్రి శ్రీ జె. యల్. పి. రోమ్ విక్టోరియా తెలిపిరి.

ఇండియా ఆహార విషయములో 1952 కల్లా స్వయంసమృద్ధము కావలెనను ఇండియా ప్రభుత్వము వారి నిర్ణయమును అమలు జరుపుటకు ఆహారమంత్రుల సమావేశములో రాష్ట్రప్రతినిధులు మాట ఇచ్చిరని కూడా ఆహారమంత్రి తెలిపిరి.

ఖరీఫ్ పంటలకు డిశంబరులోగ ధరలు నిర్ణయించుటకు వీలులేదనిరి. ప్రతిరాష్ట్రములోని ఆహార పరిస్థితుల సమగ్ర పరిశీలనకు త్వరలోనే ఒక ప్రతినిధుల సంఘము నియమించ బడవచ్చును. ఈ సంఘము మదరాసుకుకూడవస్తుంది. ధాన్యసేకరణ మదరాసు రాష్ట్రములో ఇతరరాష్ట్రములలో కంటే బాగా జరిగినదని కూడా శ్రీ విక్టోరియా అన్నారు.

కొత్త కోటాలు

ఇండియా ప్రభుత్వమువారి ఆహార కోటాల పునర్విభజన ఫలితముగ రాష్ట్రి ఆహార కోటాలు క్రమానుగతముగ తగ్గును. మదరాసు కోటా ఈసంవత్సరము 4 లక్షల టన్నుల నుండి 1952 కి 1 లక్ష 50 వేల టన్నులకు తగ్గుతుంది. 1950 కి 8 లక్షల 50 వేల టన్నులు 1951 కి 8 లక్షల టన్నులు ప్రత్యేకించిరి.

మిగులు జిల్లాలలో రేషనింగ్

మిగులు జిల్లాలలో రేషనింగ్ ను మరల అమలుజరుపుట గురించి ఆదివారం జరుగు మంత్రిమండలి సమావేశములో తుది నిర్ణయం జరుగగలదని తెలియుచున్నది.

మిగులు ప్రాంతములలో ఆగస్టు 15 నుండి రేషనింగ్ అమలుజరుగవలసియుండెను. ఐతే, ప్రభుత్వం ఆహారమంత్రుల సమావేశ ఫలితం తెలుపవరకు రేషనింగ్ అమలు చర్యలను నిలుపుదల చేయవలసినదిగా కలెక్టర్లకు వుత్తర్వులు ఇచ్చినది. ఇప్పుడు ఆహారమంత్రుల సమావేశములో పరిస్థితులనుబట్టి వ్యవహరించుటకు రాష్ట్రములకు విసురుబాటు ఇవ్వబడినందున ఈ విషయమై మంత్రిమండలి సమావేశములో తుదినిర్ణయముజరుగగలదని తెలియుచున్నది

జాతీయభాషా పరిషత్

న్యూఢిల్లీ, ఆగస్టు 3 :—ఆగస్టు 6, 7 తేదీలలో, అఖిల భారత హిందీ సాహిత్య సమ్మేళనం వారు న్యూఢిల్లీలో జాతీయ భాషా మహోత్సవము యేర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశంలో పాల్గొనటానికి, భారత దేశంలోని 14 ప్రధాన భాషలకూ ప్రాతినిధ్యం వుంది. దేశం నలుమూలలనుంచీ, కవులూ, పండితులూ, భాషా తత్వవేత్తలూ, విద్యాధికారులూ మొత్తం 52 ప్రతినిధులు వస్తున్నారు. 800 మంది పరిషత్తు సభ్యులు కూడా పాల్గొంటారు. రాజ్యాంగసభవారు జాతీయ భాష విషయమై తుది నిర్ణయించేసేలోగా ఈ సమావేశాన్ని యేర్పాటు చేయగలిగినందుకు, సెఠ్ గోవిందదాస్ గారు సాహిత్య సమ్మేళన సభవారిని అభినందించుతున్నారు. హిందీ జాతీయ భాషగా వుండాలనే వారిలో గోవిందదాస్ గారు తీవ్రవాది.

'పోరసామరస్యంతో' ఈవిషయాన్ని తేల్చాలని గోవిందదాస్ గారు అన్నారు. ఈ సమావేశంలో ప్రాతినిధ్యం వహిస్తున్న భాషలు:- హిందీ, బెంగాలీ, తమిళం, తెలుగు, గుజరాతీ, సింధీ, కాశ్మీర్, మళయాళం, ఒరియా, అస్సామీ.

రాజ్యాంగ నిర్మాణ సభలోని, కాంగ్రెసు పార్టీవారు ఆగస్టు 9వ తేదీన, జాతీయభాషా విషయమై చర్చించుతారు.

మంత్రులపై ఆరోపణల విచారణ

ప్రధాని శ్రీ రాజా శ్రీ ప్రకాశం గార్ల విషయ పరిశీలన

చెన్నపట్నం, ఆగస్టు 4 :—మదరాసు మంత్రులపై ఆరోపణల సందర్భమున ప్రధాని సేకరించిన విషయములను పత్రముగా నేడు మదరాసు ప్రధాని శ్రీ కుమారస్వామి రాజా, పూర్వ ప్రధాని శ్రీ ప్రకాశం పంతులుగార్లు మ॥ 11 గం॥ నుండి 1½ గం॥ వరకు 2½ గంటలసేపు సమీక్షగావించిరి. నేడు ప్రకాశంగారితోపాటు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ కే. ఆర్. కరంత్ గార్లు హాజరైరి మ॥ 1-30 గం॥ సమాలోచనలు ముగించి 8 గంటలకు తిరిగి సమావేశమగుటకు నిర్ణయించుకొనిరి.

ప్రజారక్షణ చట్ట నిర్వహణ

లోపములను తొలగించుటకు త్వరలో ఆర్డినెన్సు

మదరాసు, ఆగస్టు 8 : మదరాసు ప్రజారక్షణచట్ట నిర్వహణలో హైకోర్టు సూచించిన కొన్ని న్యాయసంబంధమైన అసంబద్ధములను తొలగించుటకు ఒక ఆర్డినెన్సును జారీ చేయవలెనని ప్రభుత్వమువారు ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది.

శాసనసభలు సమావేశములో వుండగా ఆర్డినెన్సులారిజేయ వీలులేనందున మదరాసు గవర్నరు ప్రకటనద్వారా శాసనసభల సమావేశములను కొంతకాలము వరకు వాయిదా వేసిరి.

జమీందారీల స్వాధీనం

మదరాసు, ఆగస్టు 8 : మదరాసు జమీందారీరద్దు చట్టముక్రింద ప్రభుత్వం వశపరచుకొనవేవు మొదటిజట్టు జమీందారీలపట్టిని ఆగస్టు 15 కల్లా ప్రభుత్వం ప్రకటించగలదని తెలియుచున్నది.

మిగతా జమీందారీల విషయమైకూడ పని చురుకుగా జరుగుతున్నదని రెవిన్యూ మంత్రి సీతారామరెడ్డిగారు తెలిపిరి.

పెట్రోలు కూపన్లు

మదరాసు, ఆగస్టు 8 : ఒక రాష్ట్రములో జారీచేసిన మోటారు కార్లు, మోటారుసైకిళ్ళ పెట్రోలు కూపన్లు చేసికొనగాని ఆర్డినరిగాని ఆ రాష్ట్రేతర వ్యాపారులు అవి ఆ ప్రాంతమున జ్యూరిస్ డిక్షన్ గల అధికారి సంతకములేనిదే అంగీకరించరాదని ఇండియా ప్రభుత్వము వుత్తర్వు చేసినది.

మదరాసు రాష్ట్రములోని మోటార్లు గలవారు ఈరాష్ట్రములవెలుపల కూపనులను మార్చునప్పుడు ఆ ప్రాంతీయ అధికారి సంతకము పొందవలెనని ప్రభుత్వం హెచ్చరించుచు ఈ ప్రకటన చేసినది

45 మంది అసిస్టెంట్ సబ్‌ఇనస్పెక్టర్లు

విశాఖపట్నం, ఆగ 8 : చన్నరాష్ట్రమంతట సేరాలు ఎక్కువగానున్న పూర్లలో నియమించుటకు 45 అసిస్టెంటు సబుఇనస్పెక్టరులను నియమించాలని ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు తెలియుచున్నది. అసిస్టెంటు సబుఇనస్పెక్టర్లు ఒరిస్సాలో నున్నారుగాని, మదరాసు పోలీసుశాఖలో యీ పదవి యిదివరకు లేదు.

బందరులో పోలీసు లారీ ప్రమాదం

ఇద్దరికి మరణం ఇద్దరికి గాయాలు

బందరు, ఆగస్టు 3 : నిన్న సాయంకాలము కమ్యూనిస్టు ఖైదీలను బందరు కోటలోని ప్రత్యేక జైలుకు తీసుకుపోవుచున్న ఒక పోలీసులారీ ప్రమాదవశాత్తు రోడ్డుప్రక్క నడుస్తున్న నలుగురు మనుష్యులపై పడినది. తపాలా బంట్రోతు ఆకుల వెంకటస్వామి (60 సం॥) వై. నాగేశ్వరరావు (14 సం॥) అను ఇద్దరు వెంటనే చనిపోయారు. పి. సుబ్బయ్య, బి. సీతారామయ్యలకు తీవ్రగాయాలు తగిలినవి. వాన్ డ్రైవరును అరెస్టుచేశారు. బందరు సర్కిల్ ఇన్స్పెక్టరుగారుకేసును దర్యాప్తు చేయుచున్నారు. స్వ. వి.

శ్రీ వెంకటశాస్త్రిగారి సన్మానసభల వాయిదా

చెన్నపట్నం. ఆగస్టు 4. ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారికి వీలుకానందున యీ నెల 20,21 తేదీలందు బెజవాడలో జరుగవలసిన శ్రీ చెళ్ళపిల్ల వెంకటశాస్త్రిగారి సన్మానసభలో సెప్టెంబరు 3,4 తేదీలకు వాయిదా పడినవి.

కృష్ణాజిల్లా గ్రామాలకు పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆగమనం

కాటూరు, ఎలమర్రు గ్రామాలలో పోలీసుజులుం విషయమై పరిశీలన

విజయవాడ, ఆగస్టు, 8 : గత మాసంలో కాటూరు, ఎలమర్రు గ్రామాలలో కమ్యూనిస్టులను అన్వేషించటానికి వచ్చిన పోలీసులు గ్రామస్థులను అమానుషంగా హింసించారని చేయబడిన ఆరోపణ నిజానిజాలు తెలుసుకోవడానికై పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ శ్రీ దేవసహాయంగారు నేటి మధ్యాహ్నం మద్రాసునుండి ఇక్కడకువచ్చి, కాటూరు, ఎలమర్రు గ్రామాలకు వెళ్లారు.

ఆయనవెంట ఉత్తరప్రాంత డిప్యూటీ ఇన్స్పెక్టరు జనరల్ ఆర్. వి. రాజరత్నంగారు, కృష్ణాజిల్లా సూపరింటెండెంటు పింటో కూడా వెళ్లారు. పోలీసుదాడి వికరాలను గూర్చి దేవసహాయంగారు గట్టిగా దర్యాప్తు చేశారు. ఆయనరాకకు గ్రామస్థులంతా చాలా సంతోషించారు. కమ్యూనిస్టు ప్రమాదాన్నెదుర్కొనటంలో పోలీసులకు శాయశక్తులా సహాయం చేస్తామని వారు వాగ్దానం చేశారు. నేటి సాయంత్రం మెయిలులో దేవసహాయంగారు, రాజరత్నంగారు మద్రాసుకు బయల్దేరారు. దేవసహాయంగారి నివేదికను చూసినమీదట ప్రధాని కుమారస్వామిరాజాగారు ఈ వారంలోగా పోలీసుల అమానుష హింసాచర్యలమీద ఒక ప్రకటన చేస్తారని ఇక్కడ భావింపబడుతున్నది. (స్వ. వి.)

వెంటనే విచారణ జరిపించాలని ప్రధానికి విజ్ఞాపిక

మచిలీపట్నం, ఆగస్టు 1 : యలమర్రు, కాటూరు గ్రామాలలో, జూలై 14, 16 తేదీలలో పోలీసులు జరిపిన అత్యాచారములు గురించి, వెంటనే విచారణ జరిపించవలెనని శాసనసభ సభ్యులు వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, కొల్లిపర నూరయ్యగార్లు మద్రాసు ప్రధానికి ఒక విజ్ఞాపిక సమర్పించారని తెలిసింది.

సీతామహాలక్ష్మమ్మ, నూరయ్యగార్లిరువురు, తమతమ నియోజకవర్గాలలో కల ఈ రెండు గ్రామాలకు జూలై 23, 27 తేదీలలో వెళ్ళి పోలీసుల అత్యాచారాల విషయమై ఆయాగ్రామస్థులు తెలిపిన అంశాలు తెలుసుకొని వాటిని పురస్కరించుకొనే ఈ విజ్ఞాపిక పంపినట్లు తెలిసింది.

విజ్ఞాపికలో ఈ దిసువ అంశములపై విచారణ జరిపించవలసినదిగా కోరడమైనది: (1) ఈ రెండు గ్రామాల ప్రజలు గౌరవనీయులు కూడా, విచక్షణ లేకుండా లారీ ఛార్జీకి గురి అయారు. బండబూతులు పడ్డారు (2) యలమర్రులో సుమారు 50 మంది, పెద్దలతో సహా బహిరంగ ప్రదేశంలో వివస్త్రులు చేయబడి, చేతులు నిటారుగా ఎత్తుకొని ఊరేగింపుగా నడుపబడినారు. (3) యలమర్రులోని 150 మంది హరిజన స్త్రీలను బలాత్కారంగా ఈ దృశ్యం చూడ ఆనికి లాక్కువచ్చి, వారు నగ్నంగాఉన్న ఈ పురుషులను విస్తరచే చూడనొలక ముఖాలు తిప్పకొంటే వారిని తీవ్రంగా కొట్టారు. (4) నగ్నదేహులయిన 50 మంది పురుషులచే జాతిపిత గాంధిజీ విగ్రహానికి ప్రదక్షిణం చేయించి, దానిముందు సాష్టాంగపడచేశారు. (5) కాటూరులో దాదాపు 250 మందిని వివస్త్రులనుచేసి, వీరిలో కొందరి భార్యలతోసహా 12 మంది స్త్రీలను వీరి పరుకనుంచి, ఊరేగింపుగా వీధులలో త్రిప్పారు. లజ్జాభిమానాలచే ఆ పురుషుల వెనుక పోవడానికి నిరాకరించిన స్త్రీలపై నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జీలు చేయబడినది. (6) నగ్నంగా ఊరేగింపబడుచున్నవారిచే 'పోలీసురాజ్యం వర్ధిల్లాలి' అని నినాదాలు చేయించారు. (7) కాటూరులో కొత్తగా పెట్టబడిన పోలీసుస్టేషన్లో, ఊరేగింపు బయలుదేరడానికి ముందు ఉంచిన రిక్షావాలీలు, ఫౌంటెన్ పెన్లు, మనీపర్సులూ పోయినవి. (8) పోలీసుదాడి జరుగుతూండగా ఆ గ్రామంలో హోంగార్డులనే వారు తమ ప్రతికక్షుల ఇండ్లలో బొరబడి, పగతీర్చుకొనే నిమిత్తం పాత్రసామగ్రి బద్దలుకొట్టారు. పెద్దపెద్ద గంగాళాలకుకూడా గడ్డపారలతో చిల్లులు పొడిచారు.

ఈ ఆరోపణలను, మంత్రి మాధవమీనన్ గారు అలవోకగా చెప్పివేసినటు, అత్యుక్తులనీ, కమ్యూనిస్టుల ప్రోద్బలంతో జరిగే ప్రచారమనీ తేలికగా తోసిపారవేయడానికి వీలులేదనికూడా సీతామహాలక్ష్మమ్మ, సుందరయ్యగారు తమ విజ్ఞప్తిలో తెలిపారు. పోలీసులు ఇట్లాంటి దురాగతాలు చేస్తే, ప్రజలలో ప్రభుత్వమంటేనూ, కాంగ్రెసంటేనూ విరక్తి కలగడమే, ఈ స్థితిగతులను తమపార్టీ ప్రయోజనానికి ఉపయోగించుకొనే అవకాశము కమ్యూనిస్టులకు కలగడము జరుగుతుందని వారు అందులో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. (స్వ. వి)

ప. గో. జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థులు

సెలెక్షన్‌కమిటీనుండి ఇద్దరు సభ్యుల నిర్గమనము

ఏలూరు, ఆగస్టు 2 : పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించుటకు ఎన్నుకోబడిన ఉపసంఘసభ్యులు అభ్యర్థుల నిర్ణయము చేయుటకు జూలై 30 రాత్రి, 31 ఉదయం సమావేశమైరి. 31 వ తేదీ ఉదయం సమావేశమైనపుడు, కమిటీసభ్యులైన వీరమాచనేని వెంకటశాస్త్రాయణ, భూపతిరాజు సుబ్బతాతరాజుగార్లు మిగతా సభ్యులపై ఖరి విమర్శయే తమ అసంతృప్తిని వెలిబుచ్చుచూ, కమిటీ కార్యక్రమములో పాల్గొనని రాకరించి వెడలిరచ్చిరి. తరువాత మిగతాసభ్యులు అల్లూరి సత్యనారాయణరాజు, ముల్పూరు రంగయ్య, కీర్ల బ్రహ్మయ్యగార్లు సమావేశమై అయాఫిర్యాలకు ఈ క్రింద తెలుపబడినవారిని అభ్యర్థులుగా నిర్ణయించి, గతరాత్రిప్రకటించిరి.

ఏలూరు : మాగంటి సీతారామదాసు, పెదపాడు : మూల్పూరి రంగయ్య, భీమడోలు : పురికని సీతారామరాజు, దెందులూరు : కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావు, స్త్రీలస్థానం మాల్పూరు చుక్కమ్మ. చింతలపూడి : అబ్బిరెడ్డి మాత్యాలరావు, ధర్మాజీగూడెం : గడ్డి వంకటేశ్వరరావు, కామవరపుకోట : మల్లారెడ్డి శేషయ్య, హరిజనస్థానం: నక్కా పెదవెంకయ్య, కొవ్వూరు : కోదూరి కృష్ణారావు, క్రైస్తవస్థానం జి. ఏసురత్నం, నిడదవోలు : కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ముహమ్మదీయస్థానం: అబ్దుల్ సలాంసాహెబ్. దెందరపల్లి : గారవాటి వెంకటస్వామి, గోపాలపురం : ఆణెం అప్పలసుబ్బారావు, భీమవరం: సాగి జానకీనారాయణరాజు, క్రైస్తవస్థానం పీడకాలయిజ్రాయేల్, ఉండి : గొట్టుముక్కల రామచంద్రరాజు, స్త్రీలస్థానం, నడింపల్లి వర్తనమ్మ, ఆకివీడు : మల్లారెడ్డి శేషగిరిరావు, పిరవాసరం : కలిదిండి విజయనరసింహరాజు, బొండాడ : దంతులూరి జానకీనారాయణరాజు. తణుకు : చిట్టూరిబుల్లి సుబ్బారావు, (ముహమ్మదీయస్థానం) మహమ్మత్ హుసేన్‌సాహెబు, పెరవలి : పెనుమత్స వంకటనరసింహరాజు, హరిజనస్థానం జెనిరెడ్డి భీమయ్య, పెనుగొండ : మంగిన నారాయణస్వామి. అత్తిలి : యడ్లపల్లి వీరన్న, పెనుమంట్ర : అత్తమూరు సుబ్బరెడ్డి, నరసాపురం : రేవు మీరాసాహెబ్, హరిజనస్థానం: గంటా వీరాస్వామి, మొగల్తూరు : మేళంసోమయ్య, దొడ్డిపట్ల : వడ్డి వంకటసామిజాయుడు, జిన్నూరు : ఉద్దరాజు సూరపరాజు, పాలకొల్లు : పయ్యావరాజు రామగోపాలకృష్ణంరాజు, ఆచంట : తమ్మనీడి వెంకటనారాయణ, తాడేపల్లిగూడెం : చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు, (హరిజనస్థానం) నక్కాప్రకేశు, గణపవరం : తుమ్మలపల్లి వీరభద్రరావు, అలంపురం. సరిపల్లివంకట సుబ్బరాజు, పెంటపాడు : బెతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఉంగుటూరు : దాసులూరి సుబ్బారావు, నిడుమర్రు : పసల శ్రీనివాసరావు.

వెంకటనారాయణ ప్రభృతుల ప్రకటన

ఈ అభ్యర్థుల నిర్ణయసంఘ సమావేశ విషయమై విరమాచనేని వెంకటనారాయణ, భూపతిరాజు సుబ్బతాతరాజుగార్లు ఈ దిసువ ప్రకటన చేసిరి. జిల్లా కాంగ్రెస్ సంఘం జూలై 25-న తాడేపల్లిగూడెంలో సమావేశమై, మాయిద్దరితోసహా ఐదుగురిని నిర్ణయసంఘంగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. ఈఐకమత్యం ఇట్లాగే కొనసాగి కాంగ్రెసు ప్రతిష్ఠను ఇనుమడింపచేస్తుందని విశ్వసిస్తున్నాము అభ్యర్థుల నిర్ణయసంఘం జూలై 28, 29 తేదీలలో తాడేపల్లిగూడెంలో అభ్యర్థులనుచూసి, వారి వాఙ్మూలాలను తీసుకున్నది. ఆ తర్వాత, రుదిరిర్నయాల నిమిత్తం సంఘం 30 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కోమవరపుకోట త్రావలర్సు బంగళాలో సమావేశమవలసి యుండెను. కాని, సంఘాధ్యక్షుడు మరొక సభ్యుడు రాత్రి 10 గంటలకు వచ్చుటచే ఆ రోజు పని ఏమీ జరుగలేదు.

మర్నాడు ఉదయం సమావేశంప్రారంభమైనప్పుడు మొదట అభ్యర్థుల నిర్ణయము ఎట్లా జరగాలన్న విషయమై చర్చ జరిగి సమాధానము కుదిరెను. తర్వాత అభ్యర్థుల నిర్ణయము ప్రారంభమయ్యెను. మేము ప్రబలముగా ప్రతిఘటిస్తున్నప్పటికీ మిగతా ముగ్గురూ ఒకటై, ఇద్దరు ముగ్గురిని నిర్ణయించడంతో, అంతకుముందు కుదుర్చుకొన్న సమాధానము కార్యరూపంకుండా పోయిందనే ఉద్దేశంతోగా, మా మాటనిసే దోరణి లేదనే ఉద్దేశంతోనూ అసమ్మతి సూచకంగా మేము వెడలివచ్చాము.

ప్రకటింపబడిన అభ్యర్థులు జాబితా చూస్తే, కేవలం ముఠాతత్వంతో నిర్ణయాలు జరిగినట్లు స్పష్టమవుతున్నది. కావున అభ్యర్థులందరి యోగ్యతలను తిరిగి పరిశీలించి, స్వతంత్రం చక్కదిద్దితే, కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడవలసిందిగా రాష్ట్ర కాంగ్రెసును కోరుతున్నాము.

పరిశ్రమల డైరెక్టరు

ఎం. టి. రాజు బి. సి. ఎస్. గారు, డెవలపు మెంటు శాఖ కార్యదర్శి పరిశ్రమల శాఖ డైరెక్టరుగ నియమింపబడిరి.

స్వామి ప్రసన్నానాథ గురువుగారు

శ్రీ స్వామి ప్రసన్నానాథ గురువుగారు (తిరుపూరు) బాల్టు మాపాలపాలు తిరుపతి కొండలలో తపస్సు చేసుకొనుటకు పోవుచున్నారు, వారికి వ్రాయదలచిన వారు ఏపవ తిరుపతి పోస్టు మాస్టరు పేర వ్రాయవచ్చు.

దొంగపత్రములు సృష్టించిన నేరం

టి. వేలాయుధన్, రంగస్వామిశేషర్ అనువారు 30-4-48 వ తేదీని బర్మాలో పునః ప్రవేశమునకు కావలసిన అనుమతి పత్రములను సృష్టించి అందుకు కావలసిన రబ్బరుస్టీలు ముద్రనువని కల్పించినారనే నేరమునకై ఐ. పి. సి. 473-34 సెక్షనులక్రింద హైకోర్టు సెషన్సు న్యాయపంచాయితీగారి చేరి 18 నెలల కఠినశిక్ష విధింపబడిరి.

విజయవాడ పురపాలక సంఘంపై దుర్విమర్శలు

పురపాలకసంఘ నిరసన తీర్మానం

విజయవాడ, ఆగస్టు 2 : ఈ పురపాలక సంఘంవారు చైర్మన్ డాక్టరు టి. వి. యస్. చలపతిరావుగారి అధ్యక్షతను నిన్న సమావేశమై పురపాలక సంఘంపైనా, దాని అధ్యక్షులపైనా చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ తీర్మానించారు.

తీర్మానం ఈ విధంగా వున్నది:

"ప్రజలచే యెన్నుకోబడినవారితోనుండి నేటివరకు విజయవాడ పట్టణఅభివృద్ధికి, రేటు పేయర్లకు సౌకర్యములు కల్గించుటకు కృషిచేయుచు ముఖ్యముగా నీటి అభివృద్ధి అతి శీఘ్రకాలములో ఒనగూర్చిన యీ పురపాలక సంఘసభ్యులను, వారిచే ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుని నిరాధారమైన ఆరోపణలతోనూ అక్రమ అసత్య రచనలతోనూ వారి పరువు ప్రతిష్ఠలకు భంగము కలుగచేయు దురుద్దేశముతో దుష్ప్రచారము చేయుచున్న ఒకస్థానిక వారపత్రిక వ్రాతలకు యీ కౌన్సిలువారు తీవ్రముగా నిరసించుచు, పత్రికా త్రపంచమునకే యిట్టివ్రాతలు తీరని కళంకము కలుగచేయుగలవని యీ సభవారు అభిప్రాయపడుచున్నారు.

"మరియు సక్రమమైనట్టియు పత్రికా సాంప్రదాయమునకు విరుద్ధము కానట్టియు ప్రజాస్వామ్య సిద్ధాంతముల ప్రకారము యీకథనములవారి పరిపాలనమునగాని, దానికి సంబంధించిన వ్యక్తులనుగాని విమర్శింపగూడదని యీ సభవారి అభిప్రాయము గాదనియు, ఏవిషయమునపైనను విమర్శింపవలసిన అవసరము కల్గినప్పుడు బాధ్యతగల అధ్యక్షుల వద్దనుంచిగాని, కమిషనరుగారి వద్దనుంచిగాని నిజస్థితిని తెలుసుకొని విమర్శించుట బాధ్యతగల ప్రతి పత్రికా సంపాదకునియొక్క కర్తవ్యమని పత్రికా సంపాదకులకు, పత్రికా సంపాదకుల సంఘమునకు యీ సభవారు తెలియపరుచుటకు తీర్మానించుచున్నారు."

రెండు దినములు సౌకర్యముగ చర్చించిన అనంతరం తీర్మానం అధిక సంఖ్యాకుల

రాష్ట్రాలపైనా, సంస్థానాలపైనా పరిపాలనాధికారం

అవాంతరస్థితి యేర్పడ్డప్పుడు రిపబ్లిక్ అధ్యక్షుడే నిర్వహించవచ్చు

అంబేద్కర్ ప్రతిపాదనపై పరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: రాష్ట్రములలో గాని, సంస్థానములో గాని పరిపాలనాయంత్రం భగ్నమై అత్యవసర పరిస్థితి యేర్పడినప్పుడు; పరిపాలనను కొంతగాని, అంతాగాని స్వయంగా చేపట్టటానికి పార్లమెంటు అధ్యక్షునకు అధికార మివ్వటానికిగాను, డా॥ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణ తీర్మానాన్ని రాజ్యాంగ నిర్మాణ సభ ఈవేళ ఆమోదించింది.

ఈ అధికారాన్ని, కేంద్ర నిర్వాహక వర్గం దుర్వినియోగం చేయటానికి చాలా సావకాశమున్నదని పలువురు చేసిన విమర్శలకు సమాధానమిస్తూ అంబేద్కర్—'అలా చూచుకుంటే, ఈ బాధ రాజ్యాంగంలో, రాష్ట్రాలమీద కేంద్రానికి యే యే భాగాలలో అధికార మివ్వబడుతుందో ఆ భాగాలన్నిటికీ వున్నది' అన్నాడు. తరువాత అంబేద్కర్ 280 వ నిబంధనను ప్రతిపాదించారు. ఈ నిబంధనద్వారా, అధ్యక్షుడు, ఆయా ప్రాంతాల అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పుడు, అక్కడి ప్రజలు యెవరూ, హేబియస్ కార్పస్ పిటిషన్లు వగైరా ద్వారా, ప్రాథమిక హక్కుల రక్షణార్థం న్యాయస్థానాల జోక్యాన్ని కోరుతూ ఫిర్యాదులు చేసుకునే హక్కును రద్దుచేస్తూ ఒక ప్రకటన చేయవచ్చును.

ఈ ప్రతిపాదనను విని, కే. టి. షా. 'సెహబాస్! బాగుంది. ఈ అభ్యుదయ నిరోధక రాజ్యాంగానికంతకూ ఇది సుకుటాయి' మూవంగా వుంది' అన్నారు.

ప్రాథమిక హక్కులను రద్దుచేయగల అధికారం, అధ్యక్షునకు ఇవ్వవలెనా పార్లమెంటుకు యివ్వవలెనా అనే విషయాన్ని రాజ్యాంగసూచాయిదా సంఘం తిరిగి ఆలోచించేందుకు సావకాశంగా, ఈ అంశాన్ని వాయిదా వేయటానికి సభవారు అంగీకరించారు.

అవాంతర పరిస్థితుల్లో అధ్యక్షుని అధికారాలు

అవాంతర పరిస్థితు లేర్పడినప్పుడు భారత రిపబ్లిక్ అధ్యక్షునికి వుండే అధికారాలపై రాజ్యాంగపరిషత్తు నేడుకూడా చర్చ జరిపినది. అధ్యక్షుడికి అన్ని అధికారాల నివ్వకూడదంటూ నజీరుద్దీన్ అహ్మద్ ప్రసంగించారు.

"కమ్యూనిస్టు భయంవల్లనే కేంద్ర ప్రభుత్వానికి ఇన్నినిరంకుశాధికారాలు ఇవ్వబడుతున్నవి. కమ్యూనిస్టులను అణచివేస్తామని చెప్పి విపరీతాధికారాలను తీసుకునే హిట్లర్, ముసోలినీలు నియంతలై కూర్చున్నారు. కాని ఆ నియంతృత్వమే వారి పతనానికి కారణమయింది. కమ్యూనిస్టు సమస్యపరిష్కారం కావాలంటే ప్రజలు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెలిబుచ్చటానికి ఇంకా ఎక్కువ సౌకర్యాలు వుండాలి. ప్రభుత్వానికి అనుకూలంగా లేని విషయాలను ప్రకటించే అవకాశాల్లో లేవని పత్రికలు ఇప్పుడు భావిస్తున్నవి" అని ఆయన అన్నాడు.

188 వ అంశాన్ని తొలగించి దానికి బదులు 278,278-ఎ. అంశాలనే స్వీకరించాలని పండిత శాస్త్రీదాస్ భార్గవా ప్రసంగించాడు. అధ్యక్షుడికి కేంద్రమంత్రివర్గం సలహా ఇస్తుందికనుక అధ్యక్షుడికి అన్ని అధికారాలు ఉండటం ప్రమాదకరం కాదని ఆయన అన్నాడు. రాష్ట్ర గవర్నర్ తెలియజేయటంవల్ల కానీ, అన్యథా కానీ అధ్యక్షుడు అవాంతరపరిస్థితి ప్రకటించటం సబబేనని, గవర్నర్‌కి మంత్రి వర్గంతో భేదాభిప్రాయం వచ్చినప్పుడూ, ఇద్దరూ కలిసి కేంద్రానికి తెలియజేయకూడదని లాబూచీపడేటప్పుడూ అది చాల ఉపయోగిస్తుందనీ ఆయన అన్నాడు.

బ్రజేశ్వర్ ప్రసాద్ అధ్యక్షునికి అన్ని అధికారాలు వుండవలసినదే నన్నాడు. అల్లూరాయ్‌శాస్త్రి మాట్లాడుతూ డా॥ అంబేద్కర్ సవరణలవల్ల రాష్ట్రగవర్నర్ కేవలం అధ్యక్షుని చేతిలో కీలుబొమ్మ అవుతాడనీ, అదిమంచిదికాదనీ అన్నాడు.

ఇంతటితో అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ కోరికమీద చర్చ ముగించబడ్డది.

దాదాపు 14 మంది సభ్యులు పాల్గొన్న 5 గం.ల చర్చకు సమాధానమిస్తూ, యీ అంశంలోని సూత్రాలపై తన వైఖరిని మార్చుకోదగిన విషయాలతో యీ చర్చల్లో రాలేదని అంబేద్కర్ అన్నారు. అధ్యక్షుడు మొట్టమొదట రాష్ట్ర శాసన సభను రద్దుచేసి కొత్త ఎన్నికలు ఏర్పాటు చెయ్యాలని సూచిస్తూ ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా చేసిన సవరణను ప్రస్తావించి యీ సవరణతో తాను ఏకీభవిస్తున్నానని, అయితే యిది 278 అంశం (ఎ) క్లాజులోనే యిదివేర్పు బడిందనీ, యిందులో గవర్నరులేక పరిపాలకుని అధికారాలు వ్యక్తుడు ఆరోపించు కోటానికి అవకాశం కల్పిం బడిందనీ, గవర్నరుకు కల్పించబడిన అధికారాలలో శాసన సభను రద్దుచేసే అధికారం ఒకటనీ అంబేద్కర్ అన్నారు. కాబట్టి పక్సేనాగారు సూచించిన సవరణను యీ అంశంలో చేర్చవలసిన అవసరం లేదన్నారు.

పండిట్ కుంజ్రూగారివిమర్శను ప్రస్తావించి, రాష్ట్రంలోని పరిపాలనా యంత్రం భగ్నమైనప్పుడు దానిని స్వాధీనం చేసుకొనే అధికారం కేంద్రానికి కలుగజేయటంవల్ల రాజ్యాంగ రచనా సంఘం సిర ప్రమాణములను దాటిపోలేదని అంబేద్కర్ అన్నారు. ఈ సందర్భంలో అంబేద్కరు అమెరికా రాజ్యాంగంలోని ఒక అంశాన్ని సభ దృష్టికి తెచ్చారు. రాష్ట్రాలలో ప్రజాస్వామ్య పరిపాలనావిధానం సక్రమంగా నిర్వహింపబడునట్లు చూసేబాధ్యత కేంద్రప్రభుత్వానికి అందులో కల్పించబడింది. ఈ రాజ్యాంగంలోని అంశాల ప్రకారం రాష్ట్ర రాజ్యాంగవిధానం ఉండాలని రాజ్యాంగరచనాసంఘం తెలియజేసిందని అంబేద్కర్ అన్నారు. విపత్కరపరిస్థితుల్లో 275వ అంశంప్రకారం కేంద్రం, రాష్ట్రపరిపాలనను స్వాధీనంచేసుకొన్నప్పుడు, రాష్ట్ర రాజ్యాంగ విధానాన్ని రద్దుచేసే అధికారం కేంద్రానికిలేదు. రాష్ట్రప్రభుత్వము, శాసనసభ యథాతథంగానే ఉంటవి. పరిపాలనా నిర్వహణాశాఖ అధికారాలుమాత్రమే దానికేవుంటవి. అట్లాగాక 278వ అంశంప్రకారం, కేంద్రం, రాష్ట్రపరిపాలనను స్వాధీనంచేసుకొనేయెడల రాష్ట్రశాసనసభ ఉండదు. ఎందుచేతనంటే అది దీనిప్రకారం రద్దు చేయబడింది. పరిపాలనా నిర్వహణశాఖాధికారం కూడ ఉండదు. రాజ్యాంగం యీ వ్యత్యాసాన్ని ఉంచటం ముఖ్యావసరం. అని అంబేద్కర్ అన్నారు.

పండిట్ కుంజ్రూ: రాష్ట్రంలో మంచి ప్రభుత్వంకొరకు కేంద్రప్రభుత్వం రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం నేసుకొనే అవకాశం కలిగజెయ్యాలనేనా 278,278 (ఎ) అంశాల ఉద్దేశ్యం?

అంబేద్కర్ దీనికి సమాధానమిస్తూ, రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఏర్పాటు చేయబడిన నిబంధనల కనుగుణంగా వ్యవహరించనప్పుడు యీ అంశాల ప్రకారం కేంద్రం జోక్యం చేసుకోవచ్చునన్నారు. "మంచి ప్రభుత్వ మనేది రాష్ట్రం నిర్ణయించుకోవాల్సిన విషయం. ఆ విషయం మీద నా కెట్టి సందేహములేదు."

ఏదైనా రాష్ట్రంలో పరిస్థితులు జరగవలసిన విధంగా సక్రమంగా జరగకుండా ఉన్నప్పుడుఅధ్యక్షుడుముందుఆరాష్ట్రానికి హెచ్చరిక చేయును ఈ హెచ్చరికవల్ల ఏమీపని జరగక పోయినప్పుడు, ప్రజలే పరిస్థితిని చక్కచేయుటకు వీలగునట్లుగా అతడు ఎన్నికలు ఏర్పాటుచేయును. ఈ రెండూకూడ విఫలమై పోయినప్పుడు 278వ అంశంకింద రాష్ట్ర పరిపాలనను స్వాధీనం చేసుకొనును. అని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. తర్వాత పరిషత్తు 277 (ఎ),278, 278 (ఎ) అంశాలను ఆమోదించి, 1885 అంశాన్ని వదలి వేయటానికి అంగీకరించింది.

తర్వాత పరిషత్తు 279వ అంశాన్ని ఆమోదించింది. దీనిప్రకారం, విపత్కర పరిస్థితులలో రాష్ట్ర పరిపాలనను కేంద్రం స్వాధీనం చేసుకొంటున్నప్పుడు, ప్రాతిపదిక హక్కులకు సంబంధించిన 13వఅంశంలోని విషయాలేవీ అడ్డుపడవు

విపత్కర పరిస్థితుల్లో కేంద్రం ఏ రాష్ట్రపరిపాలనపైనా స్వాధీనం చేసుకొంటున్నప్పుడు, ప్రాతిపదిక హక్కులకు సంబంధించిన న్యాయవిచారణలు, కోర్టు వ్యవహారాలను ఆకాలంలో నిలుపుదలచేస్తూ అధ్యక్షుడు ఉత్తరువు చేయటానికి వీలుగా అంబేద్కరు 280 వ అంశానికి బదులు ఒకకొత్త అంశాన్ని ప్రతిపాదించెను. పై కాలంలో యీ చెప్పబడిన న్యాయవిచారణలు కోర్టు వ్యవహారాలను రాష్ట్రపరిపాలనను స్వాధీనంచేసుకొన్నతర్వాత 6 నెలలవరకు నిలుపుదల చేయటానికి అసలు అంశంలో అధ్యక్షునకు అధికారం యివ్వబడిందని అంబేద్కర్ అన్నారు.

స్టర్లింగ్ ఒప్పందం

(1-వ పేజీ తరువాయి)

60 మిలియన్ల డాలర్లు అన్నమాట.

కాగా 11 వ నెంబరు -జనరల్ లైసెన్సు క్రింద ఇండియా ఎక్కువ దిగుమతులను చేసుకోవలసివచ్చింది. అందువల్ల 1949 మే నెలలో దాన్ని ఇండియా రద్దుచేసింది.

పోతే ఈ దిగుమతులు కారణంగా ఇండియా ఇతరదేశాలకు కొంత మొత్తాన్ని ఇవ్వవలేంది. ఈమొత్తాన్ని తీరుమానంచేసే నిమిత్తం అదనపు మొత్తాలను విడుదలచేయడానికి బ్రిటన్ అంగీకరించింది.

కాగా, యేటా విడుదలచేసే, 40 మిలియన్ల స్టెర్లింగు డేశంయొక్క అవసరాలకు సరిపోదు కాబట్టి, ఈ మొత్తాన్ని పెంచవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరవలసిందని, ఇండియా ప్రభుత్వం తాను పంపిన ప్రతినిధివర్గాన్ని ఆదేశించింది.

11వ నెంబరు జనరల్ లైసెన్సుక్రింద న్యాయంగా ఇవ్వదేలిన బాకీలమొత్తం ఎంతో ఇంకా తెలియకపోవడంవల్ల 1950 జూన్‌వాటికి ఒకటవ నెంబరు ఖాతాలో వున్న స్టెర్లింగు మొత్తంలో ఎంత వ్యయం చేయవలసివస్తుందో చెప్పడం కష్టమవుతున్నది. అందుమూలంగా 1950 జూన్ వాటికి ఇంత మొత్తంలో దుర్వినియోగం కాకుండా చూడవలసి వస్తే, ఇతర దేశాలవారు ఒప్పందంమీద నిశ్చయించుకోవడం బాగుంటుందని ఈ ఒడంబడిక సూచించింది.

కాగా ఇప్పుడు చేసుకొన్న కొత్త యేర్పాటు ప్రకారం (1) 1948-49 సాలుకుగాను ఇండియాకు 61 మిలియన్ల పౌను స్టెర్లింగ్ నిల్వలలోంచి విడుదల అవుతాయి, (2) జూన్‌తో అంతమయ్యే 1950,1951, రెండు సంవత్సరాలకున్నూ సాలువారీగా లభించే మొత్తం 40 మిలియన్లనుంచి 50 మిలియన్లదాకా పెరుగుతుంది. (3) 11 వ నెంబరు జనరల్ లైసెన్సు దిగుమతులక్రింద ఇవ్వవలేవిన బాకీలు తీరుమానం నిమిత్తం అదనంగా కొంతమొత్తం విడుదలఅవుతుంది.

మారకం ఏర్పాట్ల విషయంలోకి వస్తే 1948లో జరిగిన ఒడంబడిక ప్రకారం ఇండియా 15 మిలియన్ల పౌనులకన్నా, ఎక్కువ వ్యయం చేసే వీలువుండేది కాదు. ఇందు మూలంగా ఇండియా దాదాపు 180 మిలియన్ల దాకా డాలర్ కొరత ఏర్పడింది. దీనితోబాటు ఇండియా చేసే ఎగుమతులు తగ్గిపోవడం, దిగుమతులు పెరగడం, దీనితో ఇండియాపని పెటాపెటలాడింది. ఈ మధ్య జరిగిన కామన్‌వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశ ఫలితంగా ఈ పరిస్థితిలో తీవ్రమైన మార్పు వచ్చింది. ఈ సమావేశ ఫలితంగా ఇండియాకు స్టెర్లింగ్ ప్రాంతంలో సంపూర్ణమైన సభ్యత్వం లభించి కేంద్ర డాలర్ రిజర్వులోంచి డాలర్లను తీసుకొనే విషయంలో ఇతః పూర్వం వున్న నిర్బంధాలన్నీ తొలగి పోయాయి. స్టెర్లింగ్ ప్రాంతంలో వున్న ఇతర దేశాలవారు ఏ విధంగా డాలర్లుఖర్చు పెడుతున్నారో ఆ విధంగా ఖర్చు పెట్టగల అధికారం ఈ ఒడంబడిక వల్ల ఇండియాకు కూడా లభించింది, వారిపట్ల ఎటువంటి మరకులు అనువర్తిస్తాయో, అటువంటి మరకులే. అటువంటి నిబంధనలే మనపట్ల గూడా అనువర్తిస్తాయి.

ఈ మరకులు ఇండియాకు ఎట్లా వర్తిస్తాయో ఇప్పట విపరించ వలసివుంది.

(1) 1948 ఇండియా డాలర్ ప్రాంతం నుంచి దిగుమతులకు కొంతమొత్తం సెల్లించింది. ఇప్పుడు ఆ మొత్తం 3/4 వంతువరకు మాత్రమే ఇండియా దిగుమతి చేసుకోవలసివుంటుంది. ఎగుమతులవల్ల లేవిన మొత్తం, ఏదన్నా వుంటే దానికి, దీనికి సంబంధం పెట్టగూడదు.

(2) ఇంటర్నేషనల్ బ్యాంకువారు అప్పుఇస్తే, దాని సహాయంతో ఇండియా డాలర్ ప్రాంతంనుంచి దిగుమతులు చేసుకోవచ్చు, అదిగుమతులపైనే నిబంధన ఏవిధంగానూ బంధించదు.

ఈ ఒప్పందం ప్రకారం ఇండియా ఇప్పుడు కేంద్ర రిజర్వునుండి 140; 150, మిలియన్ల డాలర్ల దాకా అవసరాన్ని బట్టి గ్రహించవచ్చు. ఇంకొకవిశేషమేమిటంటే గడిచిన ఐదవత్సరంలో నిర్ణీతమైన మొత్తం కన్నా మించి తీసుకొన్న డాలర్లను ఈ మొత్తంలో మినహాయించడమనేదిలేదు.

ఇటు స్టెర్లింగ్ ప్రాంతంలోను, అటు డాలర్ ప్రాంతంలోను లేని ఇతరదేశాలలో ఇండియా పెంచుకోదలచుకొన్న వర్తక వాణిజ్య సంబంధాలకు ఈ ఒడంబడిక ఏవిధంగానూ అడ్డురాదు.

వెల్లూరు జైలులో కమ్యూనిస్టుఖైదీలదాడి

(1-వ పేజీ తరువాయి)

అప్పుడప్పుడు జైలు అధికారులు పరిశీలించవచ్చును. మామూలుగ ఇటీవల ఒకసారి పరిశోధన జరుగకుండా జైలు అధికారులను బుద్ధిపూర్వకముగ అభ్యంతర పరచిరి.

దానిమీద ప్రభుత్వము ఈ వస్తువులను స్వాధీనపరచుకొనవలసిందనీ వానిని డిటెన్యూలు స్వాధీనపరచవలెనని ఉత్తర్వు చేసినది.

డిటెన్యూలు ఈ పరికరాలను స్వాధీనపరచవలసియాయని ఎంతకాలము చూచినా వారట్లుచేయ నిరాకరించిరి. డిటెన్యూలు ఈ తిరస్కార మార్గములో వున్నందున వెల్లూరుజిల్లా రూల్సు సవరించి గదులను పరిశోధించి ఆయుధాలుగ ఉపయోగించదగిన ఈ పరికరాలను అవసరమైతే బలప్రయోగముచేసి స్వాధీనమొనర్చు కోరలసిందని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రిజన్సు కి వుత్తర్వు లివ్వబడెను. ఆయన ఈ పని ఆగస్టు 8 తేదీన చేసెను. అనుకున్నట్లుగానే డిటెన్యూలు ప్రభుత్వమువారి ఈ చర్యకు నిరసించి సామానులతో గదులకు కాట్రగడ్డ కట్టి అధికారులను అటకాయించిరి. జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరలు, వారి ఉద్యోగులు ఒక్కొక్కగదినీ తెరవ ప్రారంభించే సరికి డిటెన్యూ వ్యక్తులు జైలు, పోలీసు అధికారులను ప్రభుత్వమువు దుర్భాషలాడుచు మూత్రముసీసాలు, ముక్కలు చేయబడిన సామానులు, ఇంకా అనేక విసరదగిన వస్తువులను విసిరివేశారి. జైలు ఉద్యోగులు బలప్రయోగము ఏమీ చేయలేదు. అయితే ఈ దాడి ఫలితముగ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రిజన్సు కే. గాయములు తగిలినవి. ఆయన కుడిచేయిమీదుగా వ్రేలు వలుగగొట్టబడెను. ఆయన చేతిమీద బాగా లాఠీ దెబ్బలు తగిలినవి. ఘటనలో 15 మంది వార్డనులు కూడా గాయపడిరి. ఇద్దరికి ప్రమాదమైన గాయములు తగిలెను. పోరాడుటలో క్రింద పడినందున ఒక డిటెన్యూకి దెబ్బ తగిలింది. డిటెన్యూలు ఎదిరించే దృక్పథములోనే వున్నట్లు తెలుస్తూవున్నా పరిస్థితి మాత్రం అదుపులోనే వుంది అని ప్రకటించిరి.

పత్రికా విలేఖరుల సమావేశంలో మత్తయి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పడులు చేయడమూ, ఈ దేశాలవారు డాలరు దేశాలకు ఎగుమతులు హెచ్చించి అక్కడినుండి దిగుమతులు తగ్గించడమూ, అమెరికావారు సంకాలు తగ్గించడమూ మొదలైనవి ఈ తరగతికి చెందిన పథకాలు, ఈ పథకాలు అమెరికా అనుమతిలేక అమలుజరిగే అవకాశంలేదు. కామన్‌వెల్త్ రాజ్యాలుచేసే నిర్ణయంవల్ల ప్రయోజనం లేదు. సెప్టెంబరులో అమెరికాలో జరిగే సంభాషణల ఫలితాన్నిబట్టి కామన్‌వెల్త్ సమావేశం ఎంతవరకు సఫలమైనదీ తేలుతుంది.

కామన్‌వెల్త్ సమావేశంలో రెండు మూడు సూచనలపై నిర్ణయాలు జరిగినవని డా. మత్తయి చెప్పారు. కామన్‌వెల్త్ దేశాలవారు డాలరుదిగుమతులు తగ్గించుకోవాలంటే కామన్‌వెల్త్ దేశాలలోగల అవకాశాలను హెచ్చించుకోవాలి. ఈ అవకాశాలను ఈ దేశాలమధ్య పంచాలి. ఇదంతా చేయుడానికి ఒక స్థాయిసంఘం ఏర్పడాలనీ, అందులో ఇండియాకూడా ఉండాలనీ నిర్ణయమయింది. సెప్టెంబరులోగా ఈసంఘం ఏర్పడుతుంది.

స్టెర్లింగు దేశాలకు వర్తించేసమస్యలన్నీ స్టెర్లింగుదేశాలసమష్టి సమస్యలుగా భావించబడాలి గాని ఇదివరలోలాగా బ్రిటను ఏకాంతనిర్ణయం చేయరాదని కూడా నిర్ణయించబడింది. అందుకని స్టెర్లింగుప్రాంతానికి చెందిన సమస్యలు చర్చించడానికి స్టెర్లింగుదేశాలమధ్య అప్పుడప్పుడూ సమావేశాలు జరుగుతవి.

మూడవనిర్ణయ మేమంటే, స్టెర్లింగు ప్రాంతం చేసుకొనే దిగుమతులలో కొలుగవసరం తగ్గించబడాలని నిర్ణయించబడినప్పటికీ, ఈ డాలరుపరిస్థితిలో అప్పటప్పట కలిగేమార్పులను నింపవలసి వచ్చినదే డాలరు దిగుమతుల తగ్గింపులో ఏమైనా మార్పులు జరగాలేమో ఆలోచించడం.

యుద్ధకాలంలో ఇండియాకు డాలరు నిలవలుండి కేంద్రనిధికి సహాయం చేసేది. ఇప్పుడది తారుమారు కావడంచేత ఇండియా ప్రస్తుతం స్టెర్లింగు ప్రాంతంలో ఉండి ఆర్థికంగా దానిని బలపరచడం శ్రేయస్కరమని డా. మత్తయి తెలిపారు.

లండనులో జరిగిన ఏర్పాటుల ప్రకారం మనం ఈ సంవత్సరం చేసే విదేశీ మారకపు ఖర్చుగురించి అంచనాలు తయారుచేయాలనీ, ఈ అంచనాలు నిర్ణీతమైన పరిమితిలోపలే ఉండాలనీ, ఇది సాధ్యంకావాలంటే చాలా ఖర్చులు తగ్గించుకోవాలనీ డా. మత్తయి అన్నారు.

ఈగోష్ఠిలో హాజరయి ఉన్న వాణిజ్య మంత్రి శ్రీ. సి. నియోగీ, ఇండియా ప్రభుత్వంవారు కొత్త పద్ధతిలో విదేశవాణిజ్య ఖర్చుల అంతటా తయారుచేయడానికి కసరత్తు ఒకసారి పడుతుందని చెప్పారు.

ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానంగా, స్టెర్లింగునిలువ తగ్గించడంగురించి కామన్‌వెల్త్ సమావేశంలోగాని, క్రిప్స్‌తో తానుచేసిన సంభాషణలలోగాని రాసే లేదని డా. మత్తయి చెప్పారు.

స్టెర్లింగుప్రాంతంలో చేరిఉండడంవల్ల ఇండియాపై పడేబాధ్యత ఏ మిటన్న ప్రశ్నకు సమాధానంగా, స్టెర్లింగుప్రాంతం యొక్క డాలరునిలువను హెచ్చించడానికిగాను ఇండియా ఎగుమతులను సాధ్యమైనంతహెచ్చించి, దిగుమతులను సాధ్యమైనంత తగ్గించవలసి ఉంటుందనీ, ఈ పద్ధతి ఏ దేశానికైనా అనుసరణీయమే నని డా. మత్తయి చెప్పారు.

'జాతి విభేద గౌరవా గౌరవం పోవాలి'

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారి ప్రసంగము

ఢిల్లీ, ఆగస్టు 4: తూర్పు ఆఫ్రికానుండి ఇండియాకు విచ్చేసిన తూర్పు ఆఫ్రికా నాయకులను పీటరు కోయసంగిగారి గౌరవార్థము ఢిల్లీ రాష్ట్రీయకాంగ్రెసు కమిటీ సభచేసెను. ఈ సభలో ఇండియా ప్రధానమంత్రియగు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు ఉపన్యసించుచూ ఇట్లు చెప్పిరి:

ప్రపంచములో కొన్ని ప్రాంతములందు జాతి విభేద కారణమైన గౌరవాగౌరవ వ్యత్యాసము తొలగిపోవలెను విషయమై అంతర్జాతీయ వ్యవహారరంగములో ఇండియా ప్రభుత్వము తన సంకల్పోద్యమమును సాగించుచున్నది.

తూర్పు ఆఫ్రికానుండి విచ్చేసిన నాయకులకు స్వాగత మొసంగుచున్నను, మీరు భారతదేశమంతయును సర్వ సమగ్రంగా పరిశీలించవలెనని కోరుచున్నాను. ఈ స్వాతంత్ర్య భారతదేశముపుట్టి కొలది కాలమైనది. దీనియొక్క నిజస్వరూపమును మీరు పూర్తిగా అవగాహన చేసికొనవలెననియు, అసమగ్ర భావముతో మరలిపోరాదనియు కోరుచున్నాను. భారతజాతి అనేక సమస్యల నెదుర్కొనుచు ఆత్మమథనము చేసికొనుచున్న పక్షమైనజాతి. తూర్పు ఆఫ్రికాప్రజలకు మా అభిమానానురాగములను మీరు నివేదింపవలెను. తూర్పు ఆఫ్రికా అభ్యుదయాభివృద్ధినే భారతీయులు సదా కోరుచున్నారు. తూర్పు ఆఫ్రికాలో నివసించుచున్న భారతీయులు చాలామంది ఆనాటి స్థిరనివాసులై తూర్పు ఆఫ్రికా దేశస్థులైపోయినారు. అటువంటి భారతీయుల హక్కులను రక్షించు విషయములో భారత ప్రభుత్వము తన బాధ్యతను గమనించుచునే యున్నది. కాని, అవటి భారతీయులు కొన్ని ప్రత్యేక సౌకర్యములను పొందుటకు హక్కు కలిగియున్నారు. కాని యీ సందర్భమును పురస్కరించుకొని అచటి భారతీయులు విపరీతముగా స్వప్రయోజనములను సాధించుటకై పూనుకొనరాదు. ఏ విదేశములలో భారతీయులు స్థిరవాసులుగా వుంటున్నారో అట్టి విదేశముల అభ్యుదయాభివృద్ధికి, అచటి భారతీయులు తోడ్పడి పనిచేయవలెను. ఆ దేశాలవారికి ప్రతిబంధకముగా అచటి భారతీయులు ప్రవర్తింపరాదు. ఇట్టి పద్ధతిలో మనము వ్యవహరించినయెడల అది భారతదేశానికి ప్రపంచ రాజ్యాలకుకూడా శ్రేయస్కరము.

తూర్పు ఆఫ్రికా రాజ్యము చాలా వెనుకబడియున్న అభివృద్ధిలేని రాజ్యము, విదేశాలవారు దానిని స్వలాభంకొరకై వినియోగించుకొన్నారు. కాని ఇప్పుడిప్పుడు తూర్పు ఆఫ్రికా ప్రజలలో నూతన భావములు ఉద్భవించుచున్నవి. వారి దృక్పథము మారుటవల్ల తీవ్ర పరివర్తనము కలుగగలదు.

డా॥ పీటరు కోయసంగిగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:

తూర్పు ఆఫ్రికా ప్రజలకు అన్యదేశీయులు వంచనచేసి పీడించకుండునట్లుగా చేయుటకై తూర్పు ఆఫ్రికా ప్రజలు భారతదేశముయొక్క సహాయ సంపత్తికై ఎదురుచూచుచున్నారు.

ఆగ్నేయ ఆసియారాజ్యాల రక్షణ సమాఖ్య సమస్య

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు క్విరినో కృషి

మనిల్లా, ఆగస్టు 3: విదేశ ప్రభుత్వములకు, పసిఫిక్ సమాఖ్యను యేర్పాటు చేసే విషయంలో నచ్చ చెప్పడానికిగాను సంచారం చేస్తున్న ఫిలిప్పీన్ రాయబారి బ్రిగేడీర్ జనరల్ కారలోస్ రోమ్యులో గారికి తాము వ్రాసిన లేఖను ఫిలిప్పీన్ అధ్యక్షులు ఎల్పిడియో క్విరినో ఈవేళ ప్రకటించారు; ఆ లేఖలో ఇలా వివరించారు:

అట్లాంటిక్ ఒడంబడికకు బరోబరిగా వుండేలాగున, అమెరికా సహాయసంపత్తులతో ఆగ్నేయాసియా దేశాలుకూడా ప్రత్యేకం వేరే ఒక ఒడంబడికను చేసుకోవటం అత్యవసరం. ఏవిధమైన పైశాచిక సంబంధమై హామీలు లేకుండా నిక అట్లాంటికో సమాఖ్య యేర్పడాలని నేను కోరుతున్నాను. ఆర్థిక, రాజకీయ, సంస్కృతీరంగాలలో సామరస్యాన్ని సాధించుకోవటానికి అనువుగా వుంటుంది. వికృతరాజ్యసమితి సెలకొల్పిన ఆసియా దూరప్రాచ్య ఆర్థికమండలి కార్యక్రమానికి ఇది బరోబరిగా వుంటుంది.

ఆసియా ప్రజలకు, సరియైన జీవన భృతులను కల్పించి వారి జీవనస్థాయిని పెంచటం ఒక్కటే, మన ప్రధానమైన రక్షణ కార్యక్రమంగా వుండాలనే విషయాన్ని నేను సంపూర్ణంగా విశ్వసించుచున్నాను.

ఈ ఒడంబడికలో భాగస్వాములుగా ఉండదగిన దేశాలవారి అందరి అభిప్రాయములనూ ముందు తెలుసుకొని వారిని సమావేశానికి ఆహ్వానించటం మన ప్రధాన కర్తవ్యం" అని వ్రాశారు.

ఈ సమావేశాన్ని ఫిలిప్పీన్సు వసంతరుతు రాజధాని బోగియోలో యేర్పాటు చేస్తున్నారు. లోగడ ప్రెసిడెంట్ క్విరినో, జనరలిసిమో చాంగ్ కైషేకులు జూలై 11 వ తేదీన, 'కమ్యూనిస్టు ప్రమాదాన్ని యెదుర్కొనటానికి గాను, దూర ప్రాచ్య దేశాలన్నీ సంఘటితం కావాలని' సంయుక్త ప్రకటన చేసింది ఈ బోగియో నగరాన్నుంచే.

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పసిఫిక్ ఒడంబడిక యేర్పడాలని పౌల్ కొరియా అన్న కూడా అంగీకరించారు.

ద. కొరియాపై ఉ. కొరియన్‌సేనల దాడి

(1వ పేజీ తరువాయి)

వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఉత్తరకొరియా, యిదివరకు రష్యా ఆక్రమణ క్రిందనున్నది యిప్పుడు, కొరియన్ ప్రజల రిపబ్లిక్ ప్రభుత్వాధీనమందున్నది.

అమెరికను ఆక్రమణసేనలు యిటీవల అక్కడనుంచి వైదొలగి నప్పటినుండి సరిహద్దుపెంబడి అనేక సంఘటనలు జరిగినవని; ఉత్తరకొరియన్లపైయు ద్ధాన్ని పాగించడానికి ఆయుధాల నివ్వరలపిందిగా నికోల్‌లో ప్రదర్శనలు జరిపారు. ఈ సరిహద్దు పోరాటాల్లో ఉత్తర కొరియా సేనలతో సోవియట్ సైన్యాలుగూడాకలసి పోరాడుతున్నట్లు దక్షిణకొరియా రక్షణమంత్రి క్రిందటిసెల ప్రకటించాడు పోరాటంలో ఎనిమిదిమంది సోవియట్ సైనికులు మరణించినట్లు యిప్పుడు ఘట్టిగా ధృవపడిందట.

షాబుల్లాఖాన్ హత్యకేసు

సికందరాబాదు, ఆగస్టు 4: షాబుల్లాఖాన్ హత్య కేసును విచారించే ప్రత్యేక న్యాయస్థానంవారు, లోగడ నిర్ణయించిన ప్రకారం నేడు సమావేశం కాలేదు. 6 వ తేదీనుంచీ అనుదిన విచారణ జరుగుతుంది.

కాశింరజ్వీ న్యాయవాది కొన్ని పత్రాలు కావాలని దాఖలు చేసిన పిటీషను విచారణ మిగతా యిద్దరు ముద్దాయిల తరఫున వాదించడానికి న్యాయవాదుల పేర్లను చెల్లడించుట నేడు జరుగవలసి వుండెను. యిది 6 వ తేదీనకే జరుగునని తెలిసింది

లండన్ బారిస్టర్ జి. డి. రాబర్ట్స్, కాశింరజ్వీ తరఫున వాదించుటకు తనకు అనుమతి ఇవ్వవలెనని, ప్రత్యేక న్యాయస్థానానికి దరఖాస్తు పెట్టుకొన్నాడు. ఈ దరఖాస్తు త్వరలో విచారణకు వస్తుందని తెలిసి

లిక్కుఫ్రూటాతో మీ దగ్గును నిలుపండి!

మీ దగ్గును నిలుపుటకు లిక్కుఫ్రూటా ఇచ్చుదు దొరుకుచున్నది! స్వాభావిక ఓషధులనుండి తయారుచేయబడి రిఫ్రెష్ఫ్రూటామొక్కి చుచు త్రైవఅవిరి మీ ఊపిరితిత్తులు మరియు కంఠము లోనికి పోయి మింటను మరియు నొప్పిని ఉపశమనముచేసి మీ దగ్గును నిలుపును అతి పిల్లలకు మరియు శిశువులకుసూడ సురక్షితమైనది.

తోంక్రైటిక్ (రొమ్ముపరిదనము). లోంచ. ఉద్వసరోగము శిశువులకు దగ్గు. ఎగఊపిరి మొదలైన వానికి MOLIE 1216 72

ఈ ధర ఒకనెలకు మాత్రమే

పరిగా టైం చూపు గడియారం, ప్రతిది 3 ఏండ్లు గ్యారంటీ.



నెం.1 కర్వు.టానూలేదా రెక్టాంగులర్ సైజు 7¾"
5 రాళ్ల క్రోం 28/- రోల్డ్ గోల్డ్ 36
7 రాళ్ల క్రోం 36/- రోల్డ్ గోల్డ్ 46
15 రాళ్ల క్రోం 52/- రోల్డ్ గోల్డ్ 62
నెం. 2 ఫ్లాట్ పేస్. అందమైన డిజైను
క్రోమియం కేసు 18/- సుపీరియర్ 24
సెంటర్ సెకండ్ రేడియం 22/. సుపీరియర్ 24
5 రాళ్ల క్రోం కేసు 28/- రోల్డ్ గోల్డ్ 36
5 రాళ్ల సెంటర్ సెకండ్ 30/- రోల్డ్ గోల్డ్ 38-
7 రాళ్ల క్రోం కేసు 30/- రోల్డ్ గోల్డ్ 40-
15 రాళ్ల క్రోం 52/- రోల్డ్ గోల్డ్ 65-
15 రాళ్ల వాటర్ ప్రూఫ్ రిస్టు వాచి రు 55-
అలారం టైంపీసు 4" రయల్ 15/8-
సుపీరియర్ 18/- రిపీటర్ అలారం 22-8/-
పోస్టేజి వేరు

YOUNG INDIA WATCH CO.,
Post Box No 6744, Calcutta.

అజీర్ణమా?

మీరు తెలుసు కొనవలసిన



అది బహుశా చికాకులోని అరికాపు మూలంవల్ల వచ్చి వుండవచ్చును. ఇది తరచు కడుపుబ్బరము, గుండెమంట ఇతర ఉదర వ్యాధులకు దారితీయును. మీకర కావలసిన దల్లా బిస్మాగ్ వంటి నమ్మకమైన మందు. ఎందువల్లనంటే దానికి ఆమ్లం సమపరచే గుణంవుంది కడుపులోని వ్యాధులతో బాధ పడేవారికి బిస్మాగ్ సిఫారసు చేస్తారు. తగవారికి ఉపయోగించి చూడండి. మూ విలువైన మీకు పొట్టనంటేకూడుతుంది

మీకు కావలసినది బిస్మాగ్

పొడరుగాను, బిళ్లలుగాను, అందరు కెమిస్టులవద్దను స్టోరులలోను దొరకును

BISMAG

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జాఫ్రే మానర్సు & కో., లిమిటెడ్.,
బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మద్రాసు.

IS No 1

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

ఆంధ్రీస్ట్ నిర్గమనం

పీపింగ్ రేడియో ఉదంతం

హాంకాంగ్, ఆగస్టు 2: బ్రిటిష్ నౌక ఆంధ్రీస్టు తమ చేతుల్లోంచి తప్పించుకొని పారిపోవడంలో ఒక చైనా నౌకను నుంచి వేసిందని, అందుమూలంగా 100 మంది ప్రయాణీకులు నీళ్లపాలు అయిపోయినవారని నేడు పీపింగు కమ్యూనిస్టు రేడియో ప్రకటించింది.

ఈ నౌకను విడుదల చేయవలసిందని బ్రిటిష్ నౌకాధికారులు 11 నాళ్లు తమతో రాయబారాలు జరిపినట్లున్నూ అట్లా ఆట లు సాగకపోయేసరికి పారిపోతూ చైనా విముక్త సైన్యాల స్థానాలపై బాంబుల వర్షం కురిపించి మరీ పోయిందనీ, గూడా ఈ రేడియో పేర్కొంటున్నది.

ఆంధ్రీస్ట్ చేసిన ఈ పనికి బ్రిటిష్ వారు క్షమార్పణ చెప్పుకొని తగిన నష్ట పరిహారం ఇవ్వాలని గూడా ఈ రేడియో కోరింది.

ఈ నౌక పారిపోక ముందు గూడా చైనా కమ్యూనిస్టు స్థావరాలపై దాడి చేసిందని, అయినా, తాము దానిని ఎంత మాత్రం గణించకుండా వారికి మామూలు సౌకర్యాలన్నీ కల్పిస్తూనే వున్నామని, ఒక సారి ఈనౌక తాలూకు నావికులుగా యపడితే వారిని తీసుకుపోయి నయం చేసి పంపించడం జరిగిందని, ఇంత చేసిన దానికి సామ్రాజ్యవాదులు చూపిన కృతజ్ఞత ఈ విధంగా వుంటుందని ప్రపంచం అర్థం చేసుకోవాలని గూడా ఈ రేడియో వారు కోరారు.

చైనా కమ్యూనిస్టు రేడియో చేసిన ఆరోపణల నన్నింటిని, బ్రిటిష్ నౌకాధికారులు అబద్ధాలుగా వర్ణిస్తున్నారు. 100 మంది చైనా ప్రజలను సముద్రంలో ముంచిన మాట పట్టి అభాండ మని వీరు ప్రకటించారు.

హాంకాంగ్‌కు అమెథిస్ట్ రాక

హాంకాంగ్, ఆగస్టు 3: చైనా కమ్యూనిస్టుల నిఘానుండి తప్పించుకొని వచ్చిన బ్రిటిష్ యుద్ధనౌక అమెథిస్టు నేడు హాంకాంగ్ చేరుకొన్నది.

అమెరికన్ పత్రికా విలేఖరులకు చెర

కమ్యూనిస్టు చైనాలో వర్కర్లదౌష్ట్యం

వాషింగ్టన్, ఆగస్టు 2: జూలై 30 వ తేదీనాడు ఇద్దరు అమెరికన్ పత్రికా విలేఖరులను చెరబట్టినందుకుగాను చైనా కమ్యూనిస్టు అధికారులకు నాంకింగ్ లోవున్న అమెరికన్ రాయబార వర్గ కార్యాలయంవారు తమ అభ్యంతరాన్ని తెలియజేశారు.

కమ్యూనిస్టు చైనాలో కొంతమంది వర్కర్లు ఈ విలేఖరులను పట్టుకొని తమ కార్యాలయంలో చెరబట్టి వుంచారు.

గొబెల్స్ అడుగుజాడల్లో చర్చిల్

లండన్, ఆగస్టు 3:—బ్రిటిష్ కన్సర్వేటివ్‌లు నాజీ ప్రచారమంత్రి డా॥ గొబెల్స్ అడుగు జాడల్లో పోతున్నారని బ్రిటిష్ ఎటార్నీ జనరల్ సర్ హార్ట్ లీషాక్రాస్ ఈ మధ్య ఒక సమావేశంలో ప్రసంగిస్తూ ఆరోపించాడు.

"ఎంతో పెద్ద అబద్ధం ఆడితే, దాని నెన్నిసార్లు పజేపజే చెబితే దానిలవల అంతలా భం ఉంటుందన్న గొబెల్స్ సూత్రాన్ని వాళ్ళు అమలు జరుపుతున్నారు. కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ ఇటీవల నిజాన్ని మరుగుపరిచి లేనిని కల్పిస్తూ, లేబర్ ప్రభుత్వం కన్సర్వేటివులు మళ్ళీ అధికారంలోకి వచ్చేవాటికి కార్మికుల్లో అశాంతి కలిగిస్తున్నదనీ, క్రమబద్ధ ప్రభుత్వం కొనసాగటానికి ఆటంకాలు కలిగిస్తున్నదనీ, చేసిన ఆరోపణ ఇటువంటిదే" అని ఆయన అన్నాడు. (ఐ. పి. ఎస్.)

మధ్యప్రాచ్యంలోని అరబ్ రక్షణార్థులు

ఉభయపక్ష చర్చలు

లూసాని, ఆగస్టు 2 పాలస్తీనా యుద్ధ కారణంగా అక్కడినుంచి ఇతర మధ్య ప్రాచ్య రాజ్యాలకు పారిపోయిన అరబ్ రక్షణార్థులను తిరిగి పాలస్తీనాకు పంపించే విషయాన్ని గూర్చి చర్చించడానికి ఇజ్రాయిల్ తనసంసిద్ధతను తెలియజేసింది. దీనికి అరబ్ ప్రతినిధిబృందాలుకూడా అంగీకరించాయి.

రక్షణార్థి సమస్యా పరిష్కారాన్ని మధ్యప్రాచ్యంలో శాంతిస్థాపనకు దారి తీసే చర్యగా పరిగణించాలని ఇజ్రాయిల్ చేసిన సూచనకు కూడా అరబ్ రాజ్యాలు అంగీకరించాయి.

మధ్యప్రాచ్యంలో మొత్తం పదిలక్షల దాకా అరబ్ రక్షణార్థులున్నారని అంచనా. వీరిలో దాదాపు 10 వేల మందిని మాత్రమే ఇజ్రాయిల్ స్వీకరిస్తుందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

జపాన్‌తో స్టెర్లింగ్ ప్రాంతపు వ్యాపారం

డాలర్ల లాభంవస్తేనేసాగిస్తామని బ్రిటిష్ ప్రతినిధి ప్రకటన

టోక్యో, ఆగస్టు 2. "స్టెర్లింగ్ ప్రాంతానికి, జపానుకు మధ్య జరిగే వ్యాపారం వలన స్టెర్లింగ్ ప్రాంతానికి డాలర్ల నష్టం కలుగుతున్నది. నిరుడుమనం జపానునుంచి 15 కోట్ల డాలర్ల ఖరీదు వస్తువులుకొనగా జపాను మనకుండి 9 కోట్ల డాలర్ల వస్తువులే కొన్నది మిగతా డాలర్లు మనం కోల్పోయినాము. కనుక ఇకమీద మనకు డాలర్లమైనా మిగిలేటట్లయితేనే జపానుతో వ్యాపారం సాగించటం మంచిది కాని లేకుంటే చాలా నష్టపోతలవస్తుంది." అని బ్రిటిష్ వ్యాపారశాఖ ప్రతినిధి ఎలాన్ గిల్బర్ట్ నేటిరాత్రి ఇక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నాడు.

జపానుతో క్రొత్త వర్తక ఒడంబడికను చేసుకోవటానికై స్టెర్లింగ్ ప్రాంతాల ప్రతినిధులు ఇక్కడ జపానువారితో చర్చలు జరుపుతున్నారు.

లండన్‌కు భారత ఆర్థిక శాఖాకార్యదర్శి రాక

లండన్, ఆగస్టు 3: భారత ప్రభుత్వ ఆర్థికశాఖాకార్యదర్శి కె ఆర్ కె. మీనన్ నేడు విమానంలో లండన్ చేరుకున్నాడు. భారతదేశంలోని బ్రిటిష్ పౌరులయొక్క, బ్రిటన్‌లోని భారతపౌరులయొక్క ఆదాయ పన్నువిషయం బ్రిటిష్ ఖజానా శాఖవారితో మీనన్ చర్చించును.

అంతర్జాతీయ వాణిజ్య కమిషన్ సమావేశం

ధరల కంట్రోలుకు బ్రిటన్ ప్రతిపాదనల్లు

ఎన్నేస్ (ఫ్రాన్సు) ఆగస్టు 2: ఎన్నెసీలో జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య సంఘం తాత్కాలిక కమిషన్ సమావేశంలో బ్రిటన్ ఈవేళ ఒక ప్రతిపాదన చేసింది. అత్యావసర చర్యలక్రింద, ప్రధాన వస్తువులన్నిటి ధరలమీదా అంతర్జాతీయంగా కంట్రోళ్ళను యేర్పాటు చేయాలని, ఈ ప్రతిపాదనల సారాంశం.

రబ్బరూ మొదలైన ప్రధాన వస్తువుల ధరలు, ఈ మధ్యను అతిచంచలంగా వున్న కారణంగా బ్రిటన్ డాలర్ ఖర్చు చాలా పెరిగింది.

ఈ సమావేశంలో ఈ ప్రతిపాదనలలో యెట్టి నిర్ణయమూ చేయబడకుండా, వీటిని, జనీవా వాణిజ్య ఒడంబడికమీద సంతకాలు చేసిన దేశాలకు పంపటానికి నిర్ణయించారు.

హవానా వాణిజ్య ఒడంబడికలోని కంట్రోలు నిబంధనలకు అనుబంధంలోని విషయాలనే బ్రిటన్ ఈ ప్రతిపాదనలలో, తిరిగి క్రోడీకరించింది. అయితే ఆ సూత్రా లేవీ ఇంతవరకూ అమల్లోకి తేబడలేదు.

"ఈ విషయాలన్నీ, జనీవా ఒడంబడికలో వున్న జేశాలన్నీ, లోగడ అంగీకరించినవే గనుక, ఈ ప్రతిపాదనలు తిరిగి అనవసరమని" సభ్యులు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

అమెరికా ప్రతినిధి, వుడ్ బరీ విలోచీ, బ్రిటన్ ప్రతిపాదనను ప్రతిఘటించుతూ, ధరల కంట్రోళ్లు చేయటానికిగాను ఐక్యరాజ్య సమితికి లోగడనే కావలసిన యేర్పాట్లున్నయ్" అన్నారు. 'ఆయా వస్తువులమీద కంట్రోళ్లు యేర్పాట్లు చేయటానికి, అంతర్జాతీయ గోధుమ సమావేశంలో తేలిపోయిం" దన్నారు.

హిరోషిమా, నాగసకీ పునర్నిర్మాణం

టోక్యో, ఆగస్టు 3: గత ప్రపంచ యుద్ధంలో ఆటంబాంటులు వేయబడిన హిరోషిమా పట్టణాన్ని "శాంతిస్మారక చిహ్నమైన నగరం"గానూ, నాగసకి పట్టణాన్ని "అంతర్జాతీయ సంస్కృతి చిహ్నమైన నగరం"గానూ పునర్నిర్మించాలని ప్రయత్నాలుచేస్తున్న జపాను ప్రభుత్వం, ఆ ప్రయత్నాలకు నిదర్శనంగా రెండు రకాల క్రొత్త తపాలా బిళ్ళలను జారీ చేస్తున్నది.

యూదు దౌర్జన్యవాదుల నాయకునిఅపహరణ యత్నం

టెల్ ఎవీవ్, ఆగస్టు 2: యూదుదౌర్జన్యవాదులతో కూడిన "స్టెర్న్ ముఠా" నాయకుడు షేక్ యూసఫ్ ఆబూ గోష్‌ను గత ఆదివారం రాత్రి కొందరు అరబ్బులు అపహరించటానికి ప్రయత్నించగా అతడు వారిలో ఒకడిని పొడిచి తప్పించుకున్నాడు. (ఇతడిపైన ప్రస్తుతం దర్యాప్తుజరుగుచున్నది) —గ్లోబ్

జనపనార ఎగుమతి సుంకాల పంపిణీ

కేంద్ర కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: భారత రాజ్యాంగం అమలు జరిగిన తరువాత 10 సంవత్సరాలదాకా గూడా ఇదివరకు మల్లే నే జనపనారమీద విధిస్తున్న ఎగుమతి సుంకాల్లో కొంతభాగాన్ని బెంగాలు, బీహారు, అస్సాం, ఒరిస్సా రాష్ట్రాల మధ్య కేటాయించాలనే వుండాలని నేడు కాంగ్రెస్ అసెంబ్లీపార్టీవారు నిశ్చయించారు.

ఆ తరువాతనుంచి ఈ ప్రాంతాలలో ఏ ప్రాంతానికైనా ఆర్థికంగా సహాయం అవసరమైన పక్షంలో కేంద్ర ప్రభుత్వం అందుకోసమని ఏర్పాటుచేసిన నిధిలో నుంచి సహాయం చేస్తుంది.

నవభారత రాజ్యాంగంలో చేరుస్తున్న కొన్ని అంశాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయం చేసింది.

రాజ్యాంగపరిషద్సభ్యుడు డా॥ రాజేన్‌బాబు నియమించిన ఆర్థిక సంఘం వారి సిఫార్సుల ననుసరించి ఈ అంశాలు రాజ్యాంగంలో చేర్చబడినాయి

ఇంతవరకు ఈ జనపనార దిగుమతి సుంకాన్ని పంపిణీచేసే అధికారం గవర్నర్ జనరల్‌కు దత్తమయివుంది.

ఈ విషయమై ఇవ్వాళ్ళ జరిగిన పార్టీ సమావేశంలో ఈ జనపనారను పండించే రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రతినిధులు 10 ఏళ్లు పరిమితిని ఏర్పాటు చేయడాన్ని విమర్శించారుగాని, కేంద్రప్రభుత్వం సహాయం చేస్తుందన్న పూచీమీద వారి వాదనలను త్రోసిపారవేసినట్లు తెలుస్తున్నది.

జనపనార విషయంలో వ్యవహారం ఇట్లా సాగేటప్పటికి మద్రాసునుంచి వచ్చిన ప్రతినిధులు పొగాకు, తేయాకు, కాఫీలమీద విధించే ఎగుమతి సుంకాల్లో తమకు వాటా కావాలని కోరారు. కాని వీరి కోరికనుకూడా త్రోసిపారవేశారు.

బాజ్పయ్‌తో కార్మిక కమీషనర్ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 3: కాశ్మీర్ కమీషన్ అధ్యక్షుడు హెర్నండోసాంపర్ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి స్వంత ప్రతినిధి ఎరిక్ కోల్బాకారలు, తిరిగి యీవేళగూడా భారతప్రభుత్వ విదేశాంగ వ్యవహారశాఖా కార్యదర్శి బాజ్పయ్‌తో చర్చించారు.

జనవాక్యనిర్ధారణ, యుద్ధవిరమణ సంధి సమస్యలపై చర్చ జరిగినది.

గంగాధర్ సభారాం

గ్వాలియర్, ఆగస్టు 3: గాంధీ హత్య కేసులో ముద్దాయిగా, ఆగస్టు 1 వ తేదీన అరెస్టు చేయబడిన గంగాధర్ సభారాంను యీవేళ పోలీసులు ఇందూరుకు తీసుకొని వెళ్ళారు.

న్యాసాలెండులో తెల్లవారికంటె భారతీయులే ఎక్కువ

లండను, ఆగస్టు 2: న్యాసాలెండులో ప్రతి యిద్దరు యూరపియన్లకు ముగ్గురు భారతీయుల చొప్పున యూరపియన్లకంటె భారతీయులే అధికసంఖ్యాకులుగా ఉన్నారు యూరపియన్ జనాభా 2316, భారతీయుల సంఖ్య 3320, ఆఫ్రికనుల సంఖ్య 22,13,638

పసిఫిక్ ఒడంబడిక చర్చలు

సియాల్, ఆగస్టు 2: దూర ప్రాచ్యంలో కమ్యూనిస్టులను సమష్టిగా ఎదుర్కొనే నిమిత్తం ప్రతిపాదితమైన పసిఫిక్ రక్షణ ఒడంబడికపై దక్షిణ కొరియా లో చాంకైషేక్ ప్రభృతులు జరుపనున్న చర్చలకు మూడో చైనీస్ విదేశాంగ మంత్రి జనరల్ వూచేచెన్ కూడ హాజరవుతాడని వ. కొ ప్రధాని జనరల్ లీ బుక్ సుక్ నేడు విల్లడించాడు.

ఆస్ట్రేలియారేవుకార్మికులతో పోలీసుల సంఘర్షణ

సిడ్నీ, ఆగస్టు 2: ఈవేళ సిడ్నీ రేవు కార్మికులకూ, పోలీసులకూ పట్టణవీధుల్లో జరిగిన సంఘర్షణలో అనేకమంది పోలీసులు గాయపడ్డారు. చాలారోజులనుంచి సమ్మెచేస్తున్న ఆస్ట్రేలియా బొగ్గుగని కార్మికుల సహాయార్థం రేవు కార్మికులు తమ సంఘ నిధిని వాడినట్లు సిడ్నీకోర్టు వారికి తెలిసి వివరాలు తెలియజేయమని ఆజ్ఞాపించగా సంఘ నాయకులు నిరాకరించారు. కోర్టుధిక్కార నేరంకింద వారిని అరెస్టుచేయగా రేవు కార్మికులు ప్రతిరోజూ నిరసన ప్రదర్శనాలు జరుపుతున్నారు.

అదేవిధంగా ఈవేళకూడా ప్రదర్శనలు జరుగుతుండగా చూడవచ్చినజనంలో ఒకడు పోలీసులను మెచ్చుకుంటూఊరు చేశాడు. కార్మికులప్పటికి అతనితోనూ, మరికొందరితోనూ తగాదా ప్రారంభించారు. ప్రదర్శనదారులు నగరమధ్యంలో ప్రవేశించకుండా పోలీసులు అటకాయించటంతో సంఘర్షణ జరిగింది.

దేశాభివృద్ధికి ఏకైక మార్గం

అధికోత్పత్తి యేనని కె. సి. నియోగి ఉద్ఘాటన

బొంబాయి, ఆగస్టు 2:—

ప్రతి కార్మికుడు అత్యధికంగా ఉత్పత్తి చేసేటట్లు చూడవలసిందనీ, దీనికై సర్వ శక్తులను కేంద్రీకరించవలసిందని భారత వ్యాపార శాఖా మంత్రి కె. సి. నియోగి "వ్యాపార్" అనే పేరుతో క్రొత్తగా ప్రారంభింపబడిన గుజరాతీ మాసపత్రికలో ఒక వ్యాసం ప్రచురిస్తూ ఉద్బోధ చేశారు

భారతదేశం వెనుక బడివుండటానికి ముఖ్యకారణం పారిశ్రామికంగా హీనస్థితిలో ఉండటమేననీ, కనుక మనం ఎగుమతి చేసే వస్తువులు ఇతర దేశాల పోటీకి తట్టుకోగలిగినంత మంచివిగా ఉండేటట్లు ప్రయత్నించాలనీ, క్రొత్తమార్కెట్లను సంపాదించుకోవాలనీ, ధరల అధిక్యానికి కారణమైన ఉత్పత్తి మొత్తాన్ని ఎక్కువ చేసి ధరలను తగ్గించాలనీ నియోగి కొన్ని సూచనలు చేశారు.

కొలాబాతీరం వద్ద పడవ ప్రమాదం

బొంబాయి, ఆగస్టు 2: నిన్నటిదినం కొలాబా ప్రాంతంలో ఒక చేపలపడవ తలక్రిందులై ఒకవ్యక్తి మరణించాడు. ముగ్గురు అతి ప్రమాదంమీద బద్దుకు యీదుకు రాగలిగారు.

కడచిన మూడు రోజులనుంచీ, బొంబాయికొంకణతీరంలోఉత్పవనవిజృంభణ చాలా తీవ్రంగావుంది. ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి కురుస్తోంది. పెద్ద పెట్టున గాలివీస్తున్న కారణంగా, సముద్రతీరం గాలు విజృంభించి నగర పరిసరాలలోని పల్లపుప్రాంతాలలో వరదనీరు పడుతోంది. అయితే, బస్సులు వగైరా, సరఫరా సౌకర్యాలేవీ నిలిచిపోలేదు. రెండు మూడు దినములవరకూ ఇంకా పెద్దపెట్టున వర్షాలు కురుస్తాయని, వాతావరణ పరిశోధకు లంటున్నారు.

పేరుపడ్డ బందిపోటు దొంగ రిచ్‌పాల్‌జాట్ అరెస్టు

అనేక మారణాయుధాలు పట్టుబడినై

ఆగ్రా, ఆగస్టు 3: ఝుంఝునూ వద్ద, పోలీసువారు, రిచ్‌పాల్‌జాట్ అనే పేరుపడ్డ బందిపోటు దొంగను అరెస్టు చేశారు. ఇతనివద్ద రెండు చేతిబాంబులూ, రకరకాల ఖాళీతుపాకులూ, 32 రౌండ్లు కూటాలు యెక్కించటానికి అనువైన స్టెన్‌గన్ 'మాగజైన్సు' రెండూ ఇతనివద్ద పట్టుబడినై. ఈ మధ్యను బిజాపూర్, రాజపూర్ ప్రాంతాలలో రెండుహత్యలూ, ఇద్దరు స్త్రీల అపహరణా జరిగింది. ఈ కేసుల సందర్భంలో, పోలీసువారు ఈ బందిపోటు దొంగకోసం వెతుకుతున్నారు. ఇప్పటికి రెండుమాసములుగా ఇతను పోలీసువారికి దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.

పాండియా కమ్యూనిస్టు పార్టీ నాయకుని అరెస్టు

సూరి, ఆగస్టు 2: పాండియా వెల్యూమనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు నరసింగ కుమారసేనగుప్తా నేడు యిచ్చట అరెస్టు కాబడెను. ఈతడు తప్పించుకొని తిరుగుచుండెనని చెప్పుచున్నారు.

రాజోలు తాలూకా జాతీయ సంస్థల సంయుక్త సమావేశం

మోరి, జూలై 31: రాజోలుతాలూకా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంతో బాటుగ, తాలూకాలోని వివిధ జాతీయ సంస్థల అధ్యక్షు, కార్యదర్శుల సమిష్టి సమావేశం ఆగస్టు 6 వ తేదీ శనివారం మధ్యాహ్నం గం 2.లకు రాజోలు భూమి తనఖా బ్యాంకు కార్యాలయం (రెండుచింతలవారివీధి)లో జరుగుతుంది. అని రాజోలు తాలూకా యువజన కాంగ్రెస్ కార్యదర్శి గోపరాజు సుందరరావు గారు వ్రాసారు.

కీ॥ శే॥ దీవి కృష్ణ భట్టాచార్యులు గారు

తెనాలి, ఆగస్టు 1: యడ్లపల్లి వాస్తవ్యుడు విఖానస గ్రంథమండలి స్థాపకుడు భట్టర్, చికిత్సా గ్రంథకర్త అసు శ్రీ దీవి కృష్ణభట్టాచార్యులుగారు సంవత్సరమునుండి జ్వరపీడితులై నేడు స్వగ్రామమునందు దివంగతులైరని తెలుపుటకు చింతిల్లుచున్నాను. ఆంధ్రరాష్ట్ర అర్చక కాంగ్రెస్ తరపున సంయుక్త కార్యదర్శి, కె. సత్యనారాయణాచార్యులుగారు వారి కుటుంబమునకు తమ సానుభూతిని తెలియజేయుచున్నారు. సం. వి.

మనోహర క్షణము—

ఇప్పుడూ, ఎల్లప్పుడూ!

కాలప్రవాహమున లీనమైపోకుండా భద్రపరుపబడిన ఈ మాదిరి చిత్రాలే బాల్యపు ఆనందమయ దినాలను తేజోవంతంగా మంచే గుర్తులు.

కోడక్ ఫిలింను వాడుడు. చాలా కాలం మన్నునట్టి చిత్రాలను రాత్రిగాని పగలుగాని తీయుట ఎంత తేలికో మీకే తెలియగలదు.



వెరీక్రోమ్. నూర్యుని వెలుగులో నున్న చిత్ర విషయములకు; దీనికి డబుల్ కోటింగ్ ఉండుటవల్ల ఎక్స్ పోజర్‌లాని లోపాలు లేకుండా కాపాడును.

సూపర్ XX:- అతి త్వరితమైనది; ఇంటిలోను వెలుపల కూడా రాత్రులదుచిత్రములను తీయుటలో ప్రత్యేకముగా అమూల్యమైనది.

కోడక్ లిమిటెడ్ (ఇంగ్లాండులో స్థాపితము) లండాయి-కలకత్తా-బొంబాయి-మద్రాసు.

అద్భుత వ్యక్తి

రాజ-జ్యోతిషి.

జ్యోతిషసామ్రాట్ పండిత శ్రీరమేశచంద్ర భట్టాచార్య జ్యోతిషార్ణవ, ఎం. ఆర్. ఎ. ఎస్. (లండన్). అంతర్జాతీయ విఖ్యాతిగాంచిన కాశీలోని వారణాసి పండిత సభకును, కలకత్తాలోని ఆల్ ఇండియా అస్ట్రలాజికల్ అండ్ అస్ట్రనామికల్ సొసైటికిని అధ్యక్షుడు. భారతదేశములోనే గాక ప్రపంచమంతట (ఉదా ఇంగ్లండు, అమెరికా, ఆఫ్రికా, చైనా, జపాన్, మలయా, సింగపూరు వగైరా) అసమాన ఖ్యాతిగాంచిరి.

కోరకుండగనే వీరి గొప్ప అతిమానుషశక్తుల నంగీకరించుచు, ప్రపంచపు మారుమూలలనుండి సుప్రసిద్ధ వ్యక్తులు యోగ్యతాపత్రికల నంపి యుండిరి.

ఈ మహాశక్తిమంతుడు ఒకసారి చూసి చూడటంతోనే ఎవరి భూతభవిష్యద్వర్తమానములనైనను తెల్పగలడు. దాక్టర్లు, కవిరాజులు నిరాశజెందిన జబ్బులను తన యోగ, తాంత్రిక శక్తులచే నయము చేయగలడు. క్లిష్టమైన దావాలలో ప్రజలకు సహాయపడగలడు. అపాయములనుండి రక్షణ, వంధ్యాత్వ నివారణ, కుటుంబ అసౌఖ్యములనుండి జనులకు విముక్తి కలిగింపగలడు. అన్ని ఆశలూ కోల్పోయిన వ్యక్తులు పండిట్జియొక్క శక్తులను పరీక్షింపవలయు నని కోరబడుచున్నారు.

అద్భుత తాయెత్తులు (గ్యారంటీ)
పని చేయనిచో డబ్బు వాపసు.

ధనదకవచము, లేక రోత్సుసైట్లు తాయతు :- దీనిని ధరించినవారు క్రొద్దిక్రమమో అధికధనాన్ని ఆర్జించగలరు లక్ష్మీదేవి వారిఇంట్లో చిరస్థాయిగా వుండి. పుత్రసంతానం, అపారసంపద, దీర్ఘాయువు, పేరుప్రతిష్ఠలు చేకూర్చును. దరిద్రుణ్ణికూడ (తంత్రములో వ్రాసియున్న ప్రకారం) రాజువలె ధనవంతుని చేయును. వెల రు 7-10-0 ప్రత్యేకపుది. శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది రు29-11-0. అత్యధికప్రయోజనంగల సూపర్ స్పెషల్ రు129-11-0

బగళముఖి కవచము:- ఇది మీ శత్రువులను జయించుటకు తోడ్పడును. ఈ కవచ ప్రభావంవల్ల దీనిని ధరించినవాడు ఉద్యోగంలో అభివృద్ధి, అధికారుల ప్రావకము పొందగలరు, సివిల్, క్రిమినల్ వ్యాజ్యములలో గెలుపుచేకూర్చుటకు సాటిలేనిది. ఇది అన్ని ప్రమాదములకు, అపాయములకు రక్షణము. వెల రు8-2-0 ప్రత్యేకపుది శీఘ్రప్రయోజనాన్ని కలిగించేది రు34-2-0 (భోవాల్ కేసును గెలిచిన భోవాల్‌కుమార్ దీనిని ధరించిరి)అధికప్రయోజనంగల సూపర్ స్పెషల్ రు 184-4-0.

మోహిని కవచం:- శత్రువులను మిత్రులుగాను- మిత్రులను అతి మిత్రులుగాను చేయును. వెల రు 11-8-0 ప్రత్యేకపుది, సత్వర ప్రయోజనకారి రు 34-2-0 అత్యధిక ప్రయోజనం గల సూపర్ స్పెషల్ రు 387-14-0.

నృసింహ కవచం: ఈ కవచము ధరించినయెడల స్త్రీల వంధ్యాత్వముపోవును. స్త్రీల జబ్బులు కుదురును. పొత్తికడుపులో గడ్డ కట్టుకున్న రక్తము సడలును బహిష్టు స్రవమగును. దయ్యములనుండి భూతములనుండి రక్షించును. వెల రు 7-5-0. శీఘ్ర ఫలితముల గూర్చు స్పెషల్ రు 13-9-0 సూపర్ స్పెషల్ రు 63-9-0.

సరస్వతి కవచం :-పరీక్షలలో తరచు తప్పి, జ్ఞాపకశక్తిలేక విన్నులై జీవితం గడిపేవారు దీనిని ధరించాలి. ధర రు 9-9-0 స్పెషల్ రు 38-9-0 సూపర్, జీవిక పర్యంతమూ మంచి ఫలితాలు ఇచ్చేది రు 427-13-0. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను. యోగ్యతాపత్రములలో వివరములు గల కేట్లాగు కోరినవారికి ఉచితముగా పంపబడును

ఆల్ ఇండియా అస్ట్రలాజికల్ & అస్ట్రనామికల్ సొసైటి.
రిజిస్టర్డు (స్థాపితం · 1907 A. D.)

(దూరప్రాచ్యంలోనూ భారతదేశంలోనూ నమ్మకమైన, పురాతన అస్ట్రలాజికల్ సొసైటి)
హెడ్డాఫీసు : 105 (A. P.) గ్రేస్ట్రీట్, 'బసంత్ నివాస్' కలకత్తా 5 ((శ్రీశ్రీ నవగ్రహ అండ్ కాళీదేవాలయం.) సంప్రదించు వేళలు : ఉదయం 8-30 మొదలు 11 వరకు ఫోను బి. బి. 3685, బ్రాంచి ఆఫీసు : 47 ధర్మతుల్లావీధి (వెలెస్లీ జంక్షన్) కలకత్తా 13, ఫోను Central 4065. సంప్రదించు వేళలు : సాయంత్రం 5 మొదలు 7 వరకు. లండన్ ఆఫీసు:-మిస్టర్ ఎం. ఎ. కర్టిస్ 7-A, వెస్ట్ పే, రేసెస్‌పార్కు, లండన్.

10 సంవత్సరములలో ఉత్పత్తి మూడురెట్లు అధికమయినను, ఇంకా చాలా తక్కువగా సప్లై చేయబడుచున్నవి.

EVEREST BIGSIX OR CROWN IT ASBESTOS CEMENT CORRUGATED SHEETS

అస్‌బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మద్రాసు.

వెట్టిచాకిరీ పరిశీలన

కార్మిక నాయకులే చేయవలెనని రష్యా

జెనీవా, ఆగస్టు 3.—ప్రపంచదేశాల్లో విర్భంధంగా కార్మికులచేత చేయించబడుతున్న వెట్టి చాకిరి విషయమై పరిశీలన జరిపే నిమిత్తం 'కార్మికోద్యమ నాయకులతో సమగ్ర సంఘాన్నొక దానిని నెలకొల్పాలని సమితి ఆర్థిక సంఘంలో నేడు రష్యా ప్రతిపాదించింది. 'సోవియట్ యూనియన్ నిర్బంధ చాకిరీ విధానంవల్ల నష్టపడుతున్న' కోటి మంది ప్రజల దురవస్థలను పరిశీలించటానికి సమితి పంపే విచారణ సంఘాన్ని రష్యా అనుమతి నాలి' అని బ్రిటన్ చేసిన ప్రతిపాదనకు ఎదురు దెబ్బగా రష్యన్ ప్రతినిధి అరాటూనియన్ ఈ ప్రతిపాదన చేశాడు.

రష్యన్ ప్రతినిధి పై ప్రతిపాదన చేసిన వెంటనే అమెరికన్ ప్రతినిధి విలార్డు తాన్ మాట్లాడుతూ ఈ ప్రపంచ వెట్టి చాకిరి పరిస్థితులను పరిశీలించటానికి సమితి ఆర్థిక సమాజిక సంఘము, అంతర్జాతీయ కార్మిక సంస్థ కలిసి ఒక సంయుక్త విచారణ సంఘాన్ని నియమించాలని ప్రతిపాదించాడు.

బ్రిటిష్ ప్రతిపాదనను నిరసిస్తూ అరుటూనియన్ గట్టిగ నిరసిస్తూ నిష్పలు చెరిగ ప్రసంగం చేశాడు. బ్రిటిష్ ప్రతిపాదనలో అంతర్యం రష్యాకు అపఖ్యాతి తీసుకురావాలన్న ఉద్దేశమేనని, వెట్టిచాకిరీ శిబిరాలు అనేక దేశాల్లో ఉన్నవని, బ్రిటన్ తనకింద ఉన్న దేశాల్లోనే దానిని రద్దు చేయటం లేదనీ ఆతడు ఆరోపించాడు

మార్షల్ పథకంలో ఈజిప్టుకు భాగం

కోరనున్నట్లు ప్రధాని నిరిపాషా ప్రకటన

కైరో, ఆగస్టు 3: మార్షల్ సహాయ పథకంలో తనకుకూడా చేర్చుకోవలసిందని అమెరికాను అర్థించవలెనని ఈజిప్టు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఈజిప్టు నూతన ప్రధాని నిరిపాషా నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించెను.

'స్వీయ క్షేమాన్ని కాంక్షించి ఈజిప్టు వివిధదేశాలతో సహకరించడమే పద్ధతిగా పెట్టుకున్నది,' అనికూడా ప్రధాని అనెను.

నిరిపాషా ప్రకటించిన మిగతా వివరాలు తగిన సమయంవచ్చి అగత్యా ఏర్పడితే ఇంగ్లండు ఈజిప్టు రాయబారాలను పునః ప్రారంభించాలని వాంఛిస్తున్నాము. ఈ సంప్రదింపులపుని ప్రారంభం ఈజిప్టుకే శ్రేయస్కరమైనవని తోచిన పక్షంలో తప్పక జరుపుతాము. ఒకవైపు ప్రపంచపరిస్థితులను కళ్ళారాచూస్తూ ఏ దేశమంత్రివర్గంకూడా చేతులు ముడుచుకొని కూర్చోలేదు. బయటి విషయంలోను ఈజిప్టు లాగ గిపోకుండునన్నదికల్ల. (1936 ఆంగ్లో ఈజిప్షన్ ఒడంబడికపై రాయబారాలు 1947 లోనే భగ్నమైన విషయం పాఠకులకు జ్ఞాపకం వుండవచ్చు.)

ప్రస్తుతం పనిచేస్తున్న జాతీయ సంకీర్ణ ప్రభుత్వం ఈజిప్టు ప్రజల పూర్తి విశ్వాసాన్ని చూరగొంటున్నదనికూడా ప్రధాని అనెను ఈజిప్టులో ఎన్నికలు వాయిదా పడగలవా అనే అంశంపై ప్రధాని ఏమియూ చెప్పక ముభావముగ వూరుకొనెను

"అరబ్ సమితి సభ్యత్వంగల రాజ్యాలన్నీ సోదరభావం కలిగినట్టివి. ఇరితుమి విభేదాలన్నిటినీ పరిష్కారం చేసుకోగలవు," అని నిరిపాషా తన ప్రకటనను ముగించెను.

ఆల్బేనియాపై యుగోస్లావ్ కన్ను

కొమిన్‌ఫార్మ్ ఆరోపణ

లండన్, ఆగస్టు 3. యుగోస్లావ్ నాయకుడు టిటో సక్కబాటున్న ఆల్బేనియాను ఆక్రమించి తన కలప రాజ్యంగా మార్చుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు విఫలమైపోతున్నవని అంతర్జాతీయకమ్యూనిస్టు ప్రచారసంస్థ కొమిన్‌ఫార్మ్ ఒక వ్యాసంలో ఆరోపించినది ఆ వ్యాసం నేటిరాత్రి మాస్కో రేడియోలో ప్రసారం చేయబడ్డది

"ఆల్బేనియాలోని టిటో మొదలైన తన ప్రతినిధుల సాయంతో అక్కడక్కడ లాలూచీ పెట్టుటానికి సన్నాహాలు చేశాడు. కల్లోలాలు నాకుచేయమని ఆల్బేనియా మీద దండెత్తి ఆక్రమించుకుని ఈజిప్టు సమ్రాట్ ఫరూక్‌వలె యుగోస్లావియాను స్థాపించాలని టిటో ప్రయత్నిస్తున్నాడు. కాని అది విఫలమైపోతున్నది టిటో ఆల్బేనియాను వశం చేసుకుని విశాల యుగోస్లావియాను స్థాపించటం జరిగితే అది సోవియట్ యూనియన్ మీదనూ తూర్పు యూరప్ ప్రజాస్వామ్యాలమీదనూ కత్తికట్టే అభివృద్ధి నిరోధకులకు స్థావరం కాగలదు అని ఆ వ్యాసంలో ఆరోపించబడ్డది

మైన పేర్కొనబడిన జోజా ఇదివరకు ఆల్బేనియా పరిశ్రమలమంత్రిగా ఉండి, టిటోతో కలిసి కుట్రలు పన్నుతున్నట్లు ఆరోపించబడి జైలులో ఉరితీయబడ్డాడు.

ఐక్య స్కాండినేవియా స్థాపన ప్రయత్నాలు

లండన్, ఆగస్టు 4. ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికకు అంతర్భాగంగా, స్కాండినేవియన్ ప్రాంతీయ సమాఖ్య నొకదాన్ని నెలకొల్పే విషయమై, నార్వేజియన్, డేనిష్ సైనికాధికారులు ఈవేళ, లండన్‌లోనున్న అమెరికా అధికారులతో సంప్రదించుతున్నారు

అమెరికన్ సైనికాధికారులు, అట్లాంటిక్ ఒడంబడికనను పరించి రక్షణ యేర్పాట్లను చేసేవిషయమై సంప్రదించటానికి, ప్రస్తుతం యూరప్ పర్యటనంలో వున్నారు వీరు పదిరోజులపాటు వివిధదేశాలలోనూ పర్యటించుతారు ఈ సాయంత్రం లండన్‌నుంచి బయలుదేరి పారిస్ వెడుతున్నారు. తరువాత బెల్జియం, డచ్, పోర్చుగీసు దేశాలవారితో సంప్రదించుతారు

లండన్‌వచ్చేపూర్వం, వీరు ఇటాలియన్, లక్సంబర్గు దేశాల సైనికనాయకులతో సంప్రదించారు. అమెరికా సంయుక్త ప్రాంతంలోని సైనికాధికారులతో కూడా మాట్లాడుతూంటారు.

నిన్నటిదినం, బ్రిటిష్ అధికారులతో సంప్రదింపులు పూర్తి అయిన తరువాత, అమెరికా నౌకాశాఖ ప్రధానాధికారి అడ్మిరల్ లూయీడెన్‌ఫీల్డు ఇలా తెలియజేశారు.

"అట్లాంటిక్ ఒడంబడికకు అనుబంధంగా త్వరలోనే ఒకరక్షణశాఖ యేర్పడుతుంది. ఈ వ్యవస్థ ఈ సంవత్సరాంతంలోనే యేర్పడుతుంది.' అన్నారు.

సి. పి. ఒరిస్సాలలో కొత్త ఉక్కుకర్మాగారాలు

భారతప్రభుత్వానికి విదేశ నిపుణుల సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 3 భారతప్రభుత్వం నెలకొల్పదలచుకొన్న ఉక్కుకర్మాగారాలలో ఒకదానిని సి. పి. లోను, మరి ఒకదానిని ఒరిస్సాలోను ఏర్పాటుచేయవలసిందని భారతప్రభుత్వం నియమించిన విదేశీయులైన సలహాదార్లు ఏకగ్రీవంగా సిఫార్సుచేశారు.

వీరు సూచించినప్రకారం ఒకర్కుకర్మాగారాన్ని నెలకొల్పడానికి మిషనరీ వగైరా ఖర్చుక్రింద 50 లేక 60 కోట్లు అవుతుంది.

పోతే ఈ కర్మాగారాలను నిర్మించడానికి ఎట్లాలేదన్నా 4 సంవత్సరాలకు తప్పకకాకుండా పడుతుందని వీరిలో ఒకరుఅన్నారు తక్కిన ఇద్దరిలో ఒకరు 5 ఏండ్లు పడుతుందని ఒకరు ఎంతకాలం పడుతుందో తాము చెప్పలేమని అన్నారు.

ఈ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ముడిపదార్థాల విషయంలోగూడా వీరు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు ప్రస్తుతం ఇండియాలో ఇనుము ఇప్పుడు పనిచేస్తున్న కర్మాగారాలకే కాకుండా, ముందునిర్మించదలచుకొన్న కొత్తకర్మాగారాలకుగూడా సరిపోతుందని వీరు తెలియజేశారు. ఈ ఇనుము బీహారులో వున్న సింగ్భూమ్‌లోనేకాకుండా ఒరిస్సా సి. పి. లలోగూడా విరివిగా దొరుకుతుందని వీరు అన్నారు.

బొగ్గువిషయంలో ప్రస్తుతం ఝరియా గనులమీదే ఆధారపడవలసి వున్నా, బొకారో, రాణిగంజిబొగ్గుగనులను అభివృద్ధిలోకి తీసుకువస్తే ఆ కొరతగూడా తీరిపోతుందని వీరు అభిప్రాయపడుతున్నారు

కలకత్తా కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

కలకత్తా, ఆగస్టు 3. కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖుడని చెప్పబడుచున్న ఒకవ్యక్తిని స్పెషల్ బ్రాంచి పోలీసులు నేటియుదయమున దక్షిణ కలకత్తాలో అరెస్టుచేసిరి. ఈతడు చాలాకాలమునుండి పోలీసులకుదొరకకుండా లేక్పిందుకొని తిరుగుచుండెనని చెప్పచున్నారు

పంజాబు కాలువ తగాదా

ఢిల్లీలో భారత పాకిస్థాన్ల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: పంజాబు కాల్వ నీటితగాదాపై గత సంవత్సరం మే నెలలో భారత, పాకిస్థాన్ ప్రభుత్వాలమధ్య జరిగిన ఒడంబడికలోని సందిగ్ధాంశాలను సుస్పష్టపరచుకోవడం కొఱకు ఉభయ ప్రతినిధివర్గాలు నేడు న్యూఢిల్లీలో సమావేశమై చర్చలు జరుపనున్నవి.

రవాణా శాఖా మంత్రి శ్రీ ఎన్. గోపాల స్వామి అయ్యంగార్ భారత ప్రతినిధి నాయకుడుగా హాజరవుతున్నారు పాకిస్థాన్ తరఫున చౌధరి జఫ్రుల్లా ఖాన్ నాయకత్వం వహిస్తున్నారు.

తూర్పు పంజాబులోని నదీ జలములను పశ్చిమ పంజాబు లోనికి పోకుండా అరికట్టే పక్షంలో తగినంత వ్యవధి యివ్వకుండా ముందే తెలియజేయకుండా ఆపని చేయమని తాము మే ఒడంబడికలో హామీయిచ్చినట్లుభారతప్రభుత్వం వాదిస్తున్నది. విభజన ఫలితంగా ధ్వంసమైపోయిన తూర్పు పంజాబు ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింప జేయడానికి నీటి పారుదల వసతుల నవేకం నిర్మించుకోవలసి వున్నదని భారత ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఇదివరకే తెలిపి వున్నది. పాకిస్థాన్ కూడా గత సంవత్సరపు ఒప్పందం ప్రకారం, పశ్చిమ పంజాబులోని తన కాల్వలకు తూర్పు పంజాబు నుండి వచ్చే నీటిని క్రమేణా తగ్గించుకోవడానికి అంగీకరించింది

ఇప్పుడు పాకిస్థాన్ మళ్ళీ ఈ సమస్యను లేవదీయడానికి కారణం, ఇండియా నిర్మిస్తున్న బక్రా ఆనకట్ట మూలంగా తన ప్రాంతానికి నీటి సరఫరా మరీ తగ్గిపోతుందేమో వనే భయమే. ఈ ఆనకట్ట నిర్మాణంకోసము ఇండియాకు ఋణం ఇవ్వవద్దని ప్రపంచ బ్యాంకివారిని పాకిస్థాన్‌లోపాయికారిగా అడిగినట్లుకూడా తెలియవస్తున్నది.

అసలు ఈ నీటి తగాదాను ఇంతపెద్ద సమస్యగా పరిగణింపవలసిన స్థితికి తీసుకువచ్చింది పాకిస్థానే. కాందిశీకుల ఆస్తి విషయమై తానుచేసిన దురన్యాయంయూలంగా తూర్పు పంజాబులో తీవ్రక్రోధం ప్రబలుతున్నట్లు పాకిస్థాన్ గ్రహించింది. ఈ క్రోధం మనసులో పెట్టుకుని తూర్పు పంజాబు పాకిస్థాన్‌కు నీటి సరఫరాను యావత్తూ ఆరికట్టివేస్తుందేమో అన్న భయం పాకిస్థాన్‌ను పీడిస్తూనేవున్నది ఇదే ప్రస్తుత సమస్యకు మూలహేతువు. అందుచేతనే దీనినిగూర్చి ఇండియాపై ప్రపంచ న్యాయస్థానంవారికి ఫిర్యాదు చేయాలని పాకిస్థాన్ ప్రాకులాడుతున్నది.

పాకిస్థాన్ మంత్రివర్గ విస్తరణ

త్వరలో పెద్దమార్పులు జరిగే అవకాశం

కరాచీ, ఆగస్టు 4. త్వరలోనే పాకిస్థాన్ కేంద్రమంత్రి వర్గంలో ప్రధాన మార్పులు చేయబడతవనీ, మంత్రివర్గ విస్తరణ గూడా జరుగుతుందనీ ఇక్కడి విశ్వసనీయవర్గాల ద్వారా నేడు తెలియవచ్చినది. ఈ మార్పులను వెల్లడిస్తూ త్వరలోనే ఒక ప్రకటన వెలువడ వచ్చునని వారు భావిస్తున్నారు పశ్చిమ పంజాబ్ రాష్ట్ర గవర్నర్‌గా నియమించబడిన అబ్దుర్ రబ్ నిష్టార్ ఖాలీచేసిన స్థానంలో పరిపాలన రాష్ట్రప్రతినిధి నొకరిని నియమించవచ్చునని, రాజ్యాంగపరిషత్సభ్యులు కాని బయటివారిని మరి ఇద్దరిని కూడా మంత్రులుగా నియమిస్తారనీ తెలుస్తున్నది.

ప్రస్తుత పాకిస్థాన్ ప్రభుత్వంలో చాలా కొద్ది మంది మంత్రులే ఉన్నారనీ, వారికి అనేక బాధ్యతలు ఉన్నవనీ ఇక్కడి పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు ఒకటి కన్నా ఎక్కువశాఖలను నిర్వహిస్తున్న మంత్రులు కొన్నిటిని కొత్తమంత్రులను అప్పగించటమో లేక సహాయమంత్రులను నియమించటమో చేయటం మంచిదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 2, 3, 7 యేండ్ల నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లలో 50 రూ సర్టిఫికేటును కొత్తగా చేర్చు ప్రకటనను ప్రభుత్వము మరొక గజెట్టు ద్వారాంగావించియున్నారు 12 ఏండ్ల సర్టిఫికేటులో 50 రూ సర్టిఫికేటు యిచ్చుటకే యున్నది ఇప్పుడు దానిని 5, 7 యేండ్ల సర్టిఫికేటులో గూడ చేర్చియున్నారు.

సెప్టెంబర్ 1 నుంచీ ఢిల్లీ కాంగ్రెస్ సత్యాగ్రహం

ప్రభుత్వం సారా లైసెన్సు లిచ్చిన ఫలితం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 ఢిల్లీలో ప్రభుత్వం కొత్త సారాయి లైసెన్సు లిచ్చినదానికి నిరసనగా సెప్టెంబర్ 1 వ తేదీ నుంచీ ఢిల్లీలో సత్యాగ్రహం జరపటానికి ఢిల్లీ కాంగ్రెస్ కమిటీ నిన్నరాత్రి తీర్మానించినది ఢిల్లీ కాంగ్రెసుకమిటీ తన ఏప్రిల్ సమావేశాల్లో ప్రభుత్వ మద్యనిషేధ కార్యక్రమాన్ని మెచ్చుకుంటూ ఢిల్లీనగరపు హోటళ్లకు సారాయి లైసెన్సు లివ్వాలని స్థానికప్రభుత్వం చేసిన ప్రతిపాదనను నిరసించి ఉన్నది. ఢిల్లీ కాంగ్రెస్‌తో పాటుగా ఢిల్లీ పురపాలకసంఘంకూడా సారాయి లైసెన్సు లివ్వవద్దని స్థానిక ప్రభుత్వాన్ని హెచ్చరించిఉన్నది.

'కేంద్రంలో సోషలిస్టులతో సంకీర్ణ ప్రభుత్వస్థాపన ప్రస్తావనే రాలేదు'

అవకాశమే లేదని జయప్రకాశ్ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 3. సోషలిస్టుపార్టీ కాంగ్రెసుతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పరచనబోవడం లేదని సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రకటించారు.

"కేంద్రప్రభుత్వంలోగాని రాష్ట్రాలలోగాని సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పరిచే ప్రస్తావనే జరగలే"దని ఆయన అన్నారు.

యునైటెడ్ ప్రెస్ విలేఖరితో ముచ్చటిస్తూ "నాకు తెలిసినంతవరకు ఈ ప్రశ్నే బయలుదేరలే"దని కూడా ఆయన నొక్కి చెప్పారు

సంకీర్ణ ప్రభుత్వప్రశ్న విషయమై మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలాగ అన్నారు. "దేశంలోని వివిధములైన స్వతంత్రావాపక్షాలు కలిస్తే బాటిప్రత్యేకతి నిలబెట్టుకుంటూ అవికలిసి పనిచెయ్యడంకష్టము సామ్యవాద ఉద్యమం బాగా వేళ్ళూనుకోవాలంటే ఒకేపక్షంద్వారా పని చేసితీరాలి ప్రజాస్వామ్యవాదంలో విశ్వాసం ఉన్నవారంతా సోషలిస్టుపార్టీలో జేరాలి. రెండు కాంగ్రెసులు ప్రధానంగా ప్రతిఘటిస్తున్నది పక్షంఒక్కటే".

తరువాత ఆయన పశ్చిమ బెంగాలులో వచ్చేకొత్త ఎన్నికలలో సోషలిస్టుపార్టీ తన అభ్యర్థులను నిలబెట్టగలదనీ, ప్రత్యేకంగా అభ్యర్థులను నిలబెట్టినా తమపక్షం నామపక్షం విజయంకోసం మిగిలిన నామపక్షాలతో సహకరిస్తుందనీ అన్నారు.

హిందూమహాసభ కార్యదర్శి "సోషలిస్టుపార్టీకి ప్రత్యేకమైన కార్యక్రమ మేమీతే" దని చేసిన ప్రకటనను గూర్చి ఆయన ఇలాగ అన్నారు. "సోషలిస్టుపార్టీకి ఒక స్పష్టమైన రాజకీయ దృక్పథము లేకుండా ఊడితీరింది. ఇంగులో అనుమానం ఏమీలేదు. ప్రస్తుత మాపార్టీయే కాంగ్రెసును ప్రధానంగా ప్రతిఘటిస్తున్న పక్షము మేము మున్ముందుకూడా ఇలాగే ప్రతిఘటిస్తూవుంటాము. అలాగ అన్నంతమాత్రంచేత ఏ పార్టీ సమస్యలు కాని అవినీతి, కులతత్వము మొదలైన సాంఘిక సమస్యలలో మేము కాంగ్రెసుతో మేము సహకరించమని అర్థం కాదు"

కాంగ్రెస్ నాయకుని ఇంటిపై కమ్యూనిస్టుల దాడి

రామానంద చౌదరికి గ్రామస్థుల సహాయము

పాట్నా, ఆగస్టు 3 గత జులై 31 తేదీన ఆయుధ పాణులు 25 మంది కమ్యూనిస్టులు సోహారు రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ సభ్యుడగు రామానందన్ చౌదరిగారి రింటిపై పంచోహ్ అను గ్రామములో ఆతని యింటిపై దాడి చేసిరని యిప్పటికి వార్త వచ్చినది.

ఈ దుండగీండ్రు చౌదరిగారిని పట్టుకొని బాదేలు మున్నగు ఆయుధములతో ఆతని కొట్టిరని, గ్రామస్థులు ఆతని యింటి రక్షకువచ్చి ఆయనను రక్షించిరని తెలియుచున్నది. ఇరవైల చరసాలలోండి విడుదలయిన ఒక కమ్యూనిస్టు ఈ సాయుధ కమ్యూనిస్టుల ముఠాకు నాయకుడుగా నుండెనని చెప్పచున్నారు.

ప్రభుత్వాధీన ఆస్తులకు పరిహారం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 ప్రభుత్వం ప్రజల సొంత ఆస్తులను స్వాధీన పరచుకున్నప్పుడు సొంతదారులకు ఇవ్వవలసిన పరిహారం విషయమై రాజ్యాంగ పరిషత్ కాంగ్రెస్‌పార్టీలో నేడు తీవ్రవాదాదాలు జరిగినవి. ప్రజల ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు ప్రభుత్వం అనుసరించవలసిన విధులను రాజ్యాంగ ప్రణాళికలో నిర్వచిస్తున్న 24వ అంశంమీద చర్చ జరిగినప్పుడు ఈ వాదోపవాదాలు జరిగినవి.

ఆర్థిక మంత్రి డా॥ మత్తయ్ నేటి సమావేశంలో పాల్గొని ఈ సమస్యపై తన దృక్పథాన్ని నల్లడించినట్లు తెలుస్తున్నది ప్రభుత్వం తాను వశపరచుకున్న ఆస్తులకు పరిహారంఎట్లా ఇవ్వాలన్నఅంశం మీదనూ, ప్రభుత్వం నిర్ణయించిన పరిహారం విషయమై న్యాయస్థానాల్లో అపీలు చేసుకునే అవకాశం ఉండాలన్న అంశం మీదనూ తీవ్రవాదోపవాదాలు జరిగినవి. సభ్యులు అనేక అభిప్రాయాలు వెల్లడించటం వల్ల ఈ వేళ నిర్ణయమేమీ చేయటానికి వీలులేక పోయినది రేపటి సమావేశంలో పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయమై తుది నిర్ణయం చేస్తుందని తెలుస్తున్నది.

భారతదేశంలో ఉప్పుపంట

కేంద్ర ప్రభుత్వ కృషి

బొంబాయి, ఆగస్టు 3

సాంచార్, ఖారాగోడాలవద్ద ఉప్పు ఉత్పత్తి కర్మాగారాలను యాంత్రికం చేయాలని భారతప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది

ఇందుకూలంగా ఖరీదు గల్గినటువంటివన్నీ, పేలికరమునకు దెందినటువంటివన్నీ ఉప్పును ఉత్పత్తి చేయవచ్చునని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది

భారతదేశంలో వ్యక్తికి సంత్సరమునకు 13 పౌనుల ఉప్పు కావలసి వస్తున్నది. ముఖ్యంగా మద్రాసు, బరిస్సా, బెంగాలు రాష్ట్రాలలో ఈ ఉప్పు వాడకం ఎక్కువగా వుంది.

ఇంగులూలంగా భారతదేశంలో దాదాపు 5 లేక 6 కోట్ల మణుగుల ఉప్పు పండుచున్నా, దీన్ని పండించేందుకు 3500 మైళ్ల నిడివగల తీరరేఖవున్నా, సగటున ఏటా ఒకకోటి మణుగులఉప్పును ఇండియా దిగుమతి చేసుకోవలసివస్తున్నది

ఈ కారణంగా, దేశంలో ఉప్పుపంటను అభివృద్ధి చేయాలనే దృష్టితో భారత ప్రభుత్వం గాంధీ-ఇర్విన్ ఒప్పందం నిబంధనలను కొంత సడలించి, ఏ వ్యక్తియైనా సరే లైసెన్సుతో అవసరం లేకుండా 10 ఎకరాల చొప్పున ఉప్పుపంటను సాగుబడి చేయవచ్చునని ప్రకటించింది ఇంతేకాకుండా కొన్ని సంస్థానాల విషయంలో ఉప్పుపంటను నిషేధిస్తూ పూర్వం జరిగిన ఏర్పాట్ల నన్నింటిని రద్దుచేసింది.

పోతే, దేశంలో ఉప్పుపంటను ఎన్ని విధాలుగాఅభివృద్ధిచేయవచ్చునో సూచించవలసిందని కోరుతూ కేంద్రప్రభుత్వం లవణ నిపుణుల సంఘాన్ని నియమించింది. వీరు బొంబాయిలో గతివారం 2 రోజు సమావేశాలు జరిపి, ప్రభుత్వానికి తమ సూచనలతో కూడిన ఒక నివేదికను సమర్పించదలచుకొన్నారు. ఇది వీరు సమర్పించవలసిన నివేదికలలో అంతిమ నివేదిక కావచ్చును. ఇంతవరకు ఈ సంఘంవారు తమ విచారణ ఫలితాలను గూర్చి రెండు తాత్కాలిక నివేదికలను ప్రభుత్వానికి సమర్పించారు.

భారత ప్రభుత్వంవారు నియమించిన ఈ సంఘంలో 4 గురుసభ్యులు వున్నారు. తాతా అండ్ సన్స్ లిమిటెడ్ పి. ఏ. వారియన్‌వాలాగారు అధ్యక్షులుగా పని చేస్తున్నారు.

ప్రపంచశాంతికి ఇండో-అమెరికన్ స్నేహసంబంధం అతిముఖ్యం

లింకన్, జఫర్సన్‌ల అడుగుజాడల్లో అమెరికా నడవడం అవసరమని శ్రీమతి విజయలక్ష్మి

న్యూయార్కు, ఆగస్టు 3: "లింకన్, జఫర్సన్ల సందేశాలు అమెరికా ప్రజలకు ఉద్దేజపరిచి విజయపథానికి నడిపించినై. కాని నేడా ఆదర్శాలన్నీ ధ్వంసమై పోయే ప్రమాదస్థితిలో వున్నయ్. ఆ సందేశాలనుతిరిగిహృదయస్థం చేసుకునిఆచరణలోకి కొచ్చుకోవలసినవాడు, మీ ఆటంబాంబులూ, మీగగనోన్ముఖ మంత్రాలూ, మిమ్ములనేవిధంగానూ పరిరక్షించలేవు" అని, అమెరికాలోని భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఈవేళ కొలంబియా విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో ఉద్ఘాటించారు.

ఈ సభకు 2000 మంది సభ్యులు ఉపన్యాసానంతరం వారంతా శ్రీమతిని చాలాసేపు అభినందించారు.

"అమెరికాలోగల అనేక మహాత్కార్యాలను సాధించివుంది ఇంకా సాధించవలసివుంది. కాని ఈదేశంతనపూర్వవిభ్రాన్తంతా తిరిగి మున్నటం చేసుకోవలసిన అవసరం యెంతైనావుంది.

"ఒకదేశం మహాసౌభాగ్యాన్ని అనుభవించుకూ వుండటం, తక్కినదేశాలన్నీ దారిద్ర్యంలోనూ, అజ్ఞానంలోనూ క్రుంగిపోయూ ముష్టికివచ్చి పడికెడు, పడికెడు గింజలు రాల్చటం, ఈ పరిస్థితివల్ల ప్రయోజన మేమీవుండదు. స్వాతంత్ర్యం సర్వులూ సమానంగా పంచుకుని అనుభవించవలసిన విత్తం. నిష్ఫలమైనవాటికి లేనిపోని ప్రయోజనాలు కల్పించుకొని మనం స్వలాభాపేక్షపరులమై ప్రవర్తించుకున్నాము గనుకనే ఈనాటి ప్రపంచంలో ఇన్ని బాధలు చెలరేగుతున్నయ్

'ఆదిలో అమెరికా ఉద్భవిలినప్పుడు, ఉజ్వలమైన ఆధ్యాత్మిక శక్తి బయలుదేరింది. కాని నేడా ఆధ్యాత్మికతేజాన్నంతా తొలంపుకుని మసక నుసకలేసిపోతున్నది.

"నేను, 'అమెరికాకు భారతదేశ సందేశము' - అనే విషయాన్ని గూర్చి ప్రసంగించటంలో కొంత సూచిత్యమున్నదనే అనుకుంటున్నాను. ఏమంటే, అమెరికాకు దత్తపుత్రినినే అభిప్రాయం నాలోవుంది. అమెరికా ప్రజలు నన్ను తమ సోదరిగానే భావించుతారు. భారతభూమి, అతి ప్రాచీనమైన సంస్కృతీ సాంప్రదాయములు గల వృద్ధదేశం. అమెరికా ఇప్పుడు సమస్తమగు సంపదలూ కలిగి యౌవన ప్రాయంలో వున్నది.

'అమెరికా భారతదేశములు జనతి కాలంలో, అతి సాన్నిహిత్యానికి రాగలవని నేను సంపూర్ణంగా విశ్వసించుతున్నాను. అంతేకాదు. ఈ రెండుదేశాల మధ్యనూ సౌఖ్యతమమైన సంయోగం యేర్పడక పోతే ప్రపంచంలో శాశ్వత శాంతి ఆశేది యేర్పడటం అసంభవం.

ఎవ్వరు తెలియని పరదేశగా 'విజయులు నిర్జించుతూ' భారతదేశం ఈ నాడు స్వాతంత్ర్య పతాకాన్ని అందుకో గలిగింది. ఈ సాధనావాకాశంలో మహోత్కృష్టమైన సంస్కృతిని పెంపొందించుకో గలిగింది. భారతదేశం సర్వధా మానసిక విజయాలు సాధించింది గాని, ఆయుధ బలాలతో ఇతర దేశాలు ఆక్రమించటానికి యుద్ధాలు చేయలేదు అని భారత చరిత్ర విధానం. దాన్నే మహాత్మా గాంధీ తిరిగి ఉద్ఘాటించారు భారతీ ప్రజలు ఆయన సందేశాలను సులువుగా ఆచరణలో సాధించగలిగాము. కేవలం ఇప్పుడు రాజకీయ రంగంలో ప్రయోగింప జడినా ఈ విధానం వారి కెమో క్రొత్త గాదు.

'మీకు మహాత్తరమైన బలసంపత్తులున్నయ్. కాని ఈ శక్తులను సృజనాత్మకమైన ఆదర్శాలతో తెర్క పోసుకోవాలి గాని, విధ్వంసక వ్యక్తితో గాదు. మానవోద్రేకాలను నాతిక పరికరాలతో అదచిపేయగలగటం అసంభవం.

'కడచిన యుద్ధం సర్వులకూ విజయంతోనే అంతమైంది గాని విజయంతోగాదు. హృదయ పరివర్తనం అవసరమని నిష్ఠూరంగా తేలిపోయింది. కడచిన రెండు తరాలలోనూ పశ్చిమ నాగరికత ప్రపంచ ప్రజలను రెండు సార్లు యుద్ధ ప్రమాదంలోకి యీడ్చింది

ఇప్పుడు మన మంతా యేకమై నిలచి మన పాదాల క్రింద బలమైన స్థాయి నేర్పాటుచేసుకొని, శాశ్వతశాంతికి మార్గం అన్వేషించుకోవాలి ఎడతెగని దేశాలతో భాగస్వామికాకుండా ఇప్పుడు యేదేశగూ యేకార్యాన్ని సాధించలేదు." అన్నారు.

భారతదేశంలో అమెరికాపట్ల ఏర్పాభావమున్నదా అన్నప్రశ్నకు స్పష్టంగా శ్రీమతి ఇలా వివరించారు

'లాగడ చర్చిల్ అట్లాంటిక్ ఒడంబడికకు ఒక అవకతవక వ్యాఖ్యానం చేశారు. అమెరికా యీ విషయమై తగిన దృక్పథాన్ని విస్పష్టంచేయ కపోయింది. అంగుచేత 'ఆర్థికసామ్రాజ్యవాదం' ఏర్పడుతుందా అని మా దేశంలో కొంతభయం యేర్పడ్డమాట వాస్తవమే కాని ఈనాడు అలాంటిదేమీలేదు.

'మా దేశంలో అమెరికాపట్లయేకైనా యేర్పాభావం ఏర్పడుతున్నదంటే దాని మీ హాలీవుడ్ ఫిలిం నిర్మాతలుబాధ్యులు అమెరికాను నైతిక పతనాన్ని పొందిన పట్టిహీనదేశంగా చిత్రించి ఫిలిములతీసి ప్రదర్శనార్థం మా దేశాలకు పంపుతున్నారు.

కమ్యూనిస్టు ప్రమాదం

'కమ్యూనిజం నేడు మా దేశంలో పెద్ద కోడ్గ అంతరంగిక ప్రమాదంగా లేదు మనం హృదయపరిశీలన చేసుకోగలిగితే కమ్యూనిజానికి సమాధానం మనకు లభించుతుంది. మానవజాతి ఆశలు ఎక్కడెక్కడ భగ్నమౌతాయో, మానవజాతిలో ప్రమాదకరమైన మిత్రవల్లాలు యెక్కడెక్కడ యేర్పడతాయో, అక్కడక్కడల్లా అసంతృప్తి చెలరేగి కమ్యూనిజం ప్రబలుతుంది. కమ్యూనిజానికి సమాధానం యేసుక్రీస్తు పర్వతాగ్రంమీద యిచ్చిన మహా సందేశం. క్రిస్టియన్ నాగరికత అని వొప్పుకోవటంతోనే ఈ దేశాలు భగవత్సామ్రాజ్యానికి ప్రాతినిధ్యం వహించగలుగుతున్నాయా అని ప్రశ్నించుకున్నాను. నిరీశ్వరవాదులమనే అభూత ప్రచారానికి సరియైన ప్రత్యుత్తరవాసులమైన మేము భగవత్సంకల్పాన్ని అందుకోగలిగామని గర్వంగా చెబుతున్నాము మీ సంగతేమిటికి?

మైత్రీ ప్రోపోజల్తో కమ్యూనిజాన్ని ఎదుర్కోగలగటం అసంభవం. కమ్యూనిజం నాస్తిక పరిస్థితులలో నుంచి ఉద్భవిల్లుతోంది వాస్తవికదృక్పథంతోగానిదాన్ని యెదుర్కోలేం.

ప్రపంచ శాంతిసౌఖ్యములకు సాధనం బుద్ధిపూర్వకమూ ఆటంబాంబుకూ సమస్థానంలో ఉన్నదని నేటి చరిత్రలో, అమెరికా నాయకుల భుజస్కంధాలమీద అనంతమైన బాధ్యత మోపబడినదని తోచుతున్నది

అమెరికా యీనాడు మొదటిరోజు తరప్రాచీన నాయకుల సందేశాలను సంహరించుకోవాలి ప్రాచీనమునుండి నూత్న సందేశమునందుకొని పురోగమించవలసివుంది.

యు. పి.లో కొత్తమంత్రి

నాగపూరు, ఆగస్టు 3. భారత ప

స్టాకుల నుండి గోదాకును
సరుకు మిరపుగా మాత్రమే వున్నది
ప్రసిద్ధికెక్కిన
కాపర్ - కింగ్ రబ్బర్
బెల్టింగ్
2" నుండి 6" వెడల్పుగల 500/550
అంగుళ రోల్సులో
యుద్ధం పూర్వపు రకము
హస్తి లోహపు ప్రత్యేక వ్యాపార రేట్లు
మార్షల్, సన్సు అండ్
కంపెనీ (ఇండియా) లిమిటెడ్.,
ఎంజినీర్లు,
హార్న్బీ బిల్డింగ్,
మదరాసు

పత్రికలు

స్వాతంత్ర్య దినం జరుపుటకు పెద్ద పట్టులో తయారుచేసిన పతాకలు

4 అం × 6 అం లు	రు	20-0-0
3 అం × 4½ అం	,,	12-0-0
18" × 27"	,,	2-0-0
12" × 18"	,,	1-0-0
6 × 9"	,,	0-8-0

బట్టీలు 12×2½" 100 కు రు 2-8 ఒకే సారి రు 0/- ల ఆర్డరుకు 10% కమీషను యివ్వబడును.

Screen Prints, 9, Broadway, Madras

అమ్మకము

రస్టన్సు, క్రాస్లీ, బ్లాక్ స్టోన్సు
కేమల్, లిప్టన్, డీసెల్ ఆయిల్ యింజనులు మేము సప్లయి చేయుదుము. వివరములకు: ఇండో లంకా ట్రేడర్సు, 88 లింగచెట్టి వీధి, మదరాసు-1.

ప్రకటన

బెంగాల్ నాగపూర్ రైల్వే

ఒక ప్రయాణీకుడు తాను ప్రయాణము చేయదలచిన క్లాసులో చోటు లేకపోవుట లేక తప్ప, యితర యే కారణము చేతనైనా ప్రయాణము చేయజాలకపోయినచో సదరు ప్రయాణీకుడు, క్లాసు బయలు దేరి వెళ్లిన 2 గంటలలోగా, స్థలము రిజర్వు చేయడిని అట్టి టిక్కెటును ఆయా స్టేషను మాస్టరకు యిచ్చినయెడల, టిక్కెటు జారీ చేసిన స్టేషను యొక్క లేదా బుకింగు ఆఫీసు యొక్క లేదా ఏజన్సీయొక్క స్టేషను మాస్టరు టిక్కెటు 1 కి రు 0-2-0 వంతున క్లర్కేజి చార్జి మినహాయించుకొని మిగతా టిక్కెట్టు చార్జి వాపసుచేయును.

పై తెరగిన ప్రయాణీకుల సౌకర్యములయొక్క వాడని టిక్కెట్లమీద గూడ అదే విధముగా క్లర్కేజి చార్జి మినహాయించి మిగతా టిక్కెట్టు చార్జి వాపసు చేయబడును

అట్టి టిక్కెట్టు చార్జి వాపసును గోరు క్లెయిములు దారులకు 1-8-1949 లేదినుండి ఒక క్లర్కేజి రశీదు ఆ యా స్టేషను శిబ్బందిచే యివ్వబడును. సదరు రశీదులో, యివ్వబడిన టిక్కెట్టు వివరములు, వసూలు చేసిన క్లర్కేజి చార్జి వివరింపబడి యుండును.

క్లర్కేజి చార్జిపోను మిగతా టిక్కెట్టు చార్జి వాపసు తీసుకొనునప్పుడు ప్రజలు ఆయాస్టేషను శిబ్బందినుండి క్లర్కేజి రశీదును అడిగి తీసికొనవలసినదిగా కోరబడుచున్నారు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.
27-7-1949.

అలారం గడియారం ఉచితం

స్విస్ తయారు పైం సరిగాచూపును గట్టిమెషినరి 3 యేండ్లు గ్యారంటీ. అన్ని వాచీలకు గోల్డెన్ కేసు. ఒక వాచీ కొంటే, ఒక వేరెవర్ గోల్డెన్ కేసు ఫౌంటెన్ పెన్ ఉచితము 2 గడియారాలు కొంటే ఒక అలారము ఉచితము.



ప్లాట్ షేపు సైజు 10½" రకము నెం 1 రు 18-0-0. 4 రాష్ట్లు రు. 28-0-0 రెండ్రాష్ట్లు రు 40-0-0 10 రాష్ట్లు రు. 50-0-0
7 క్వాంగులర్ షేప్ సైజు 7½" 5 రాష్ట్లు 37-4-0 రాష్ట్లు రు 38-0-0, 15 రాష్ట్లు రు 49-8-0 లు

Johnson Watch Co.
137, Cotton Street, Calcutta

ఉచితం

ఈ కెమేరా చక్కని ఆకారంలో, గుండ్రపుగా, అతి సూక్ష్మంగా 120 ఎం ఫిలిం సైజు 1¾"×3¼" లపై ఫోటోలు తియ్యడానికి అయారు చెయ్యబడ్డది బాక్స్ కెమెరా ధర రు 7-15/- పోస్టింగ్ నెం 1000 ధర రు. 15/- సరుపుగా ఫోటోలు తియ్యవలెనని కలహోలు ఉచితం పోస్టేజి 1/8 అదనం ఆమోదం కాకపోతే ధర వాపసు కాగలదు ఒకేసారి రెండు కెమేరాలు కొనేవారికి పోస్టేజి ఉచితం 5(2-175)

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపండి
INDO BRITISH COMMERCIAL Co
Camera Dept. Halka 22 [A N M] Amritsar

మదరాసు వార్తలు

శ్రీ వి. రాజగోపాలాచారికి ఘనసత్కారం

చెన్నపట్నం, ఆగస్టు 1. ఇటీవల ప్రతికూల నామ సంవత్సరానికి హైకోర్టు జడ్జీగా రూ 50 జరిమానా, దాటిన చెల్లించకపోతే ఒకవారంకాలం విధింపబడిన శ్రీ సి. వి. రాజగోపాలాచారిగారు జరిమానా చెల్లించనందుకు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు కోర్టులో యీదినం హాజరై శిక్ష అనుభవింపనిద్ధపడగా మేజిస్ట్రేటు అతనిని ఒక వారంరోజులు జైదుకుపంపిరి.

డాక్టర్ రాజన్

మదరాసు, ఆగస్టు 3. మదరాసు ప్రజారోగ్య, ధర్మాదాయములమంత్రి డాక్టర్ టి. యస్. యస్. రాజన్ ఆగస్టు 5, తేదీన తన అభిలిమిత్తం తిరుపతికొండకు వెళ్లి ఆ సాయంత్రమే తిరిగివచ్చెదరు.

శ్రీ కె. మాధవమీనన్

మదరాసు విద్యామంత్రి శ్రీ మాధవ మీనన్ 7వ తేదీ సాయంత్రం తిరుచినాపల్లి 8వ తేదీ రాత్రికి తిరిగి వచ్చెదరు.

సీతారామరెడ్డిగారి సంచారం

రెవిన్యూ, కార్మిక శాఖా మాత్యులు హోలహర్వి సీతారామరెడ్డిగారు 7వ తేదీన మద్రాసులో బయలుదేరి హోస్పేటు, 9 హూగరి, కొండూరు, కమలాపురం, 10 హంపి, 11 బెళ్లారి సిరిగుప్ప, 12 ఎమ్మిగనూరు ఆదోని సంచారం చేసి 13కు మద్రాసు చేరెదరు.

ప్రధాని సంచారం

ప్రధాని కుమారస్వామి రాజాగారు 7 వ మద్రాసులో బయలు దేరి 8 హోస్పేట, 9 హూగరి, సాందూరు 10 కామలాపురం, హంపి 11 బైరగేవని హల్లి అక్విడక్టు, 12 ఎమ్మిగనూరు, సిరిగుప్ప, ఆదోని చూచుకొని 13 కు మద్రాసు చేరెదరు.

గాంధి గ్రామ శిక్షణకేంద్రమున శిక్షణ

పొందిన లెక్చరరు వికర్మూడు ఎం ఎస్ సి సం॥ రాష్ట్ర ప్రభుత్వం వారు కోరినందున అచట స్త్రీల సహాయశాఖ స్థాపించుటకు వెడిలెను. ఆమె మదరాసులో వుమన్స్ వెల్ఫేరు ఆఫీసరుగ నుండి.

హిందీ విశారద కాలేజి

ద భా. హిందూస్తానీ ప్రచారసభ వారు ఏర్పాటుచేస్తున్న స్త్రీల విశారద కాలేజికి దరఖాస్తులు పంపవలసిన గడువు ఆగస్టు 15 వ తేదీవరకు పొడిగించబడెను. 17 సం॥ పైబడి III పారం ప్యాసయి, రాష్ట్రభాష ప్యాసయినవారు దరఖాస్తు చేయవచ్చును.

కడపలో సెప్టెంబరుమాసంలో అంధులకు పాఠశాల ఒకటి స్థాపించబడునని 50 మంది అంధ బాలబాలికలు చేర్చుకొనబడుదురని ప్రభుత్వంవారు ప్రకటించిరి

జనరల్ ఆస్పత్రిలో వ్రణచికిత్స

మదరాసు, ఆగస్టు 3 మదరాసు జనరల్ ఆస్పత్రిలో వ్రణచికిత్స కేంద్రమును ఏర్పాటుచేయ సందర్భమున మదరాసు ప్రజారోగ్యమంత్రి ఇన్వాళ్ళ ఉదయం సర్జన్ జనరల్ నగరములోని ప్రభుత్వఆస్పత్రుల సూపరింటెండెంటు, బ్రాన్చ్ డ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రేడియోలజీ డైరెక్టరు, జె. క. కె. జి పండావియా, డా॥ గురుస్వామి మొదలియార్, డా॥ పి. రామారావుగార్లను సమావేశపరచి పలుపనియములు చర్చించిరి. త్వరలో ఈవిషయమై ప్రభుత్వవుత్తర్వులు త్వరలో జారీయగునని తెలియుచున్నది.

పోలీసులు ప్రజారక్షకులు

వారిపైచిమర్మలలో నిగ్రహం అవసరమని రా. కాం. కార్యదర్శి సలహా

గుంటూరు, ఆగస్టు 2:—ప్రజలు పోలీసుల విషయమై తమ వైఖరిని మార్చుకోవాలనీ, పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజా ప్రభుత్వానికి సేవచేస్తూ, ప్రజలకు స్నేహితులుగ, రక్షకులుగా ఉంటున్నారనీ, అట్టివారిని గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడకూడదనీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి కందుల ఓబుల రెడ్డిగారు చింతపల్లి పాడులో కాంగ్రెస్ సేవాదళ శిబిరమును ప్రారంభిస్తూ ఉపన్యసించారు.

గుంటూరు మున్సిపల్ కౌన్సిల్‌కు జిల్లాబోర్డుకు కాంగ్రెసు అభ్యర్థులను నియమించే సందర్భంలో ఓబుల రెడ్డిగారు యిప్పటికి వచ్చారు కొమ్మూతల గ్రామంలో రంగా గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు తరువాత చింతపల్లి పాడులో పైన తెలిపిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీసుల విషయమై అట్లా చెప్పిన తర్వాత ఆయన ఇట్లా ఉపన్యసించారు.

దేశములోని ప్రజల తరపున మాట్లాడగలిగి ప్రజలకు సేవచేస్తున్న సంస్థ కాంగ్రెసు సంస్థయొక్క ఒకేమాత్ర ప్రజలు కాంగ్రెసు సంస్థలో విశ్వాసము విడనాడకూడదు. ముఖ్యముగా రైతుల విషయంలో మనదేశంలోని యితర సంస్థలు సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ మొదలైనవిపాశ్చాత్యభావదాస్యములోపడిమార్క్సు సిద్ధాంతముల మీద నిర్మించబడిన సామ్యవాదమును ప్రచారంచేయుచున్నవి. అవి రైతుల అభివృద్ధికి వ్యతిరేకము. అందువల్ల యీ రెండు సంస్థలు రైతుల శ్రేయస్సుకు వ్యతిరేకమైనవి.

తరువాత, కాంగ్రెసు ప్రభుత్వాలను గూర్చి ప్రసంగిస్తూ, ప్రభుత్వ విధానంలో కొన్ని పొరపాట్లు వున్నమాట నిజమే అయినప్పటికి విచ్చలవిడిగా, అసభ్యంగా మాట్లాడటం తగదని మనవి చేస్తూ పండిట్ నెహ్రూ, సర్దార్ పటేలు నాయకత్వాన్ని ప్రశంసించారు. మన ప్రభుత్వం అనేకమైన యిబ్బందులు విపరీతంగా అడ్డుతగిలినప్పటికీ పరిపాలన ఏమాత్రంకుంటు పడకుండా దూసి, ప్రజలను ఆపస్తు నుండి రక్షించ కలిగిందన్నారు

కావున ప్రజలు సోషలిస్టు కమ్యూనిస్టు ప్రచారమునకు లోనుకాక ప్రజా ప్రభుత్వముల యెడల సానుభూతి చూపాలన్నారు కాంగ్రెసులోని పదవులకై ప్రాకులాడి ఆశాభంగం కలిగినవాళ్లే యితరుల కంటె కాంగ్రెసుకు పరమశత్రువులుగ తయారవుతున్నారన్నారు.

తరువాత ఆంధ్రదేశంలో అన్ని గ్రామాల్లోను కాంగ్రెసు సేవాదళాలు నిర్మించాలన్నారు. (స్వ. వి)

జూపూడి సంఘటనలో నిందితుని అరెస్టు

పామ్నూరు, ఆగస్టు 1. జూపూడి పోలీసుస్టేషనుపై కమ్యూనిస్టుదాడి సందర్భములో నిందితుడైన ముద్రగోయిన కోటయ్యను, పోలీసు సబిన్స్పెక్టరు మాణిక్యారావుగారు జులై 27 తే ఆదూరిలోనే అరెస్టు చేసి రిమాండునందుంచారు.

వరిపైరుకు ఎలుకల పీడ

తెనాలితాలూకాగ్రామాలలో రైతులకు అధికనష్టం

మోదుకూరు, ఆగస్టు 1: తెనాలి తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మశేషిరెడ్డిగారిల్లా వ్రాశారు.

ఈసంవత్సరము ఆకుమడ్డ పోసినప్పటి నంచియు, ఎలుకలబాధలను తప్పించుకొనుటకు రైతులు పడుబాధలు చెప్పతరము గావు. ఎకరముఒకటింటికి రెండుసెంట్లు ఆకుమడిపోసినసరిపోవు దానికి నాలుగు సెంట్లు పోసినప్పటికి చాలకపోవుచున్నది. డిపార్టుమెంటువారికి తెలుపుకొనగా అధికారులవచ్చి స్వయముగ ఆకుమళ్ళనుచూచి ఎలుకలను చంపుమందు పంపియున్నారు ఆమందు వాడిచూడగా వక్కసారి కన్న తినటలేదు. ఎలుకవకటికి రెండు అణాలు చొప్పున యిచ్చిపట్టించినాము.అప్పటికిని తగ్గలేదు. పరిగడా ఎలుకల సంఖ్య రోజురోజుకు పెరిగిపోవుచున్నది. నాట్లువేసిన తర్వాత ఎలుకలబాధ యుండదుగదాయని నాట్లువేసినను ఎలుకలబాధ తగ్గలేదు. ఎలుకలు నీటిలో యీదియు, మునిగిపోయి ఆపతల తేలియు నాటిన మొక్కలుపీకి, పీకిన మొక్కలు కట్టలుకట్టలుగా కెట్టి కొట్టివేయుచున్నవి రాత్రి ఎలుకలు పీకివేసిచోట్ల పగలు రైతులు మరలనాటు వేయించుకొనగా ఆ రాత్రికే ఆ మొక్కలను ఏరినట్లుగా పీకికొట్టివేయుచున్నవి ఇంతటి పరిత్యము, ఘోరయీతి బాధ యింత రకు కని విని యెరగము కొన్ని కొన్నిచోట్ల గట్లపై నిలబడి చూచుచుండగా పట్టపగలే ఎలుకలు నీటిపైయీదిపోయి తేలి నిలబడి మొక్కలను పీకికొట్టివేయుట గాంచనగును. ఎకరము వకటికి మొదటిసారి నాటుటకుఎంత నారుపట్టునో అంతనారును యిప్పటివరకు దరిమిలా నాటుటకు పట్టినది. పొలములు మాత్రము ఖాళీలుబాళీలుగానే యున్నవి. అధిక ఆహారోత్పత్తిపై అపరిమితకృషి సలుపయత్నించు యీకాలములో ఇట్టినష్టములు వాటిల్లుచుండగా ప్రభుత్వమువారు తమ కృషి పలిపి పరిశోధనలుచేయకుండుట చాల శోచనీయము. పోసిన ఆకుమళ్ళు అయిపోయినవి మరల ఆకుమళ్లుపోయుతరుణమా కాదు. తావులేదు. తెనాలి తాలూకా మోదుకూరు, మోపర్రు, ప్యాపర్రు, బోడపాడు, ఇంటూరు, కొండమూడి, చుండూరు, అలపాడు ప్రాంతముల రైతులు పడు యీ ఎలుకల బాధలను ప్రభుత్వమువారు స్వయముగ పరిశీలించి పై పెర్పిన గ్రామాదులలో నొకకేంద్రము నేర్పరచుకొని చుట్టుపట్ల గ్రామముల పొలములపైగల ఎలుకలబాధలను తొలగించినగాని యీసంవత్సరముతూర్పులువరకైనను పంట పండజాలదనుపడుచున్నది గనుక ప్రభుత్వమువారు తక్షణము దాటిపోవుగడు కొలదుగుప్పచేయుకార్యక్రమములు చేకొందుగాక—

పాకిస్తాన్‌లో నిరుద్యోగ సమస్య

లాహోరు, ఆగస్టు 3. పశ్చిమ పంజాబు రాష్ట్రంలో తీవ్ర నిరుద్యోగసమస్యను ఎదుర్కొంటున్నది. పట్టణప్రజల్లో ప్రబలిన నిరుద్యోగ సమస్య విశదాలనూ, దాని లక్షణాలనూ తెలుసుకునే నిమిత్తం ఏర్పరచబడ్డ విచారణసంఘం 23 ప్రశ్నలను ప్రజలకు వేసి ప్రజాభిప్రాయం సేకరిస్తున్నది. (ఎ. పి. ఎస్)

పెరంబూరు రైల్వే పనివారి సంఘం

మదరాసు, ఆగస్టు 2.—ఎం.ఎస్ ఎం. రైల్వే పనివారి పెరంబూరు శాఖ నాల్గు రోజులు సభ నిన్న సాయంకాలం మంత్రి భక్తవత్సలంగారి ఉపన్యాసంతో ముగిసెను పనివారు ప్రయాణీకుల సౌకర్యాలను ప్రభుత్వంవారి కష్టాలనుగూడా గమనించాలనియు, ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమే గనుక కార్మికులకు మేలు చేయుటకే రైల్వేలన్నింటిని వశపరచుకొన్నదనియు, భక్తవత్సలంగారు నుడివిరి.

రైల్వే పనివారి సెలవు నిబంధనల గూర్చి పరిష్కార నిర్ణయమును ప్రభుత్వంవారు త్వరగ అమలు జరపాలని కోరుచు సభలో తీర్మానించబడెను.

పెర్జికోలా వలె రైల్వే పరిపాలన కార్మిక సంఘాలకు విడిచిపెట్ట వలెననియు, అప్పుడు పరిపాలన యిప్పటికన్న బాగుండునననియు వేరొక తీర్మానం చేయబడెను.

రైల్వే బోర్డులు రైల్వే పనివారి ఫెడరేషను ప్రతినిధులకు సగం సీట్లు యివ్వాలని కోరుచు తీర్మానించబడెను. ఇంకనెన్నో తీర్మానములు గావించి, వాటిని బహిరంగ సభలో కార్మికులకు కార్యవర్గంవారు బోధించిరి.

రేడియో ప్రోగ్రాములు

ఆగస్టు 6-వ తేదీ శనివారం

మద్రాస్ (ఎ): ఉ॥ 7-30 కాంతాబాయి మాధవరావు గానం 8-15 సినిమా పాటలు. మ॥ 1-40 సినిమాపాటలు. సా॥ 4-30 పాశ్చాత్య సంగీతం. 5-30 రాజేశ్వరి మీనన్ వీణ గాత్రము. 6-20 ఎన్నాపదం వి. రామచంద్రన్ గాత్రం. 7-00 ఎస్. కె. దొరైస్వామి పాటలు. 7-30పాటలు. 7-45 ఎన్. వి. పార్థసారథి పాటకచేరీ వి. సేతురామయ్య జైలన్, పాలఘాటు కె. కుంజుమణి మృదంగం. రా॥ 9-15 భారతీయ వైద్యాల అభివృద్ధి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ ఆంగ్లప్రసంగం. 10-00 పాశ్చాత్య సంగీతం.

మద్రాస్ (బి): ఉ॥ 7-00 తెలుగున వార్తలు. 7-15 సాస్త్రార్ ఎ జి సుబ్రహ్మణ్యం, పాటలు. 8-30 బాలానందం- నిర్వహణ న్యాపతి కామేశ్వరి. మ॥ 1-00 మహిళామండలి 1-50 తెలుగునవార్తలు. 2-00 వేణువు. సా. 6-20 పాటలు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రా. కార్యక్రమం. రా. 9-30 విజయలక్ష్మిపాటలు 10-00 శాస్త్రీయ సంగీతపురికొన్నలు.

• విజయవాడ: ఉ॥ 7-00 తెలుగున వార్తలు. 7-15 పాటలు. 7-30 చెరుకుపల్లి సత్యనారాయణశాస్త్రి వేణువు 8-15 శ్రోతలుకోరిన పాటలు. 8-30 నారుమంచి సాంబశివరావు గానం. మ॥ 1-0 సినిమా పాటలు. 1-40 వాద్య సంగీతం. 1-50 తెలుగున వార్తలు. సా॥ 4-0 బొమ్మరిలు 5-30 సత్యనారాయణ శాస్త్రి వేణువు. 6-20 పాటలు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 తెలుగున వార్తలు. 7-15 గ్రా. కార్యక్రమం. 7-30 ఉభయ కుశలోపరి. రా॥ 9-30 పాటలు 9-40 బి. రవీంద్రనాథ్ సంగీతం.

హైదరాబాద్:—ఉ॥ 7-30 డి. వి. పలూస్కర్ శాస్త్రీయ సంగీతం 8 20 ఎస్. మాలతీదేవి కర్నాటక సంగీతం 8 50 తెలుగున వార్తలు. 9-15 నూర్జహాన్ బేగం దాద్రా, ఘజాల్. మ॥ 12-30 బెంగాలీ సంగీతం. 1-0 జంట పాటలు. 1-25 పారిశ్రామిక కార్మికులకు ప్రసంగం. 1-40 బృందగానాలు 1-50 తెలుగున వార్తలు. సా॥ 5-0 సురేష్‌బాబు శాస్త్రీయ సంగీతం 5-20 నూర్జహాన్ బేగం ఘజాల్, గీతాలు. 5-35 పలూస్కర్ శాస్త్రీయ సంగీతం 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగునవార్తలు. 7-15గ్రా కార్యక్రమము 7-55 జిక్కీ అలీగీతాలు. రా॥8-45 మాలతీ దేవి కర్నాటక సంగీతం. 9—15 సురేష్‌బాబు, 9-35 జిక్కీ అలీ, 9-15 సురేష్ బాబు, 10-25 నూర్జహాన్ బేగం 10-35 పలూస్కర్ సంగీతం

ఉద్యోగవార్తలు

మదరాసు, ఆగస్టు 2: శ్రీ యు. ఆనందరావు ఐ. యస్. ఇ. ఆహారోత్పత్తి కమిషనర్ క్రింద స్పెషల్ సూపరింటెండింగ్ ఇంజినీరుగ నియమించబడి

అసిస్టాంటు సెంట్రల్ డివిజన్ విజయవాడ ఎగ్జిక్యూటీవు ఇంజినీరు శ్రీ సి. రామలింగరాజు శ్రీ యం, డి. దొరైస్వామి ఎగ్జిక్యూటీవు ఇంజినీర్లు ఆహారోత్పత్తి కమిషనర్ క్రింద స్పెషల్ ఎగ్జిక్యూటివు ఇంజనీర్లు నియమించబడిరి.

డెవలప్‌మెంటు శెక్రటరీ శ్రీ యం టి. రాజు ఐ. సి యస్. పరిశ్రమలశాఖ డైరెక్టరుగ శ్రీ పి. గోవిందమీనన్ స్థానే నియమించబడిరి.

శ్రీ. పి. యస్. విశ్వనాథయ్యర్ ఐ. సి యస్. శలు అనంతరం డెవలప్‌మెంటు శెక్రటరిగ నియమించ బడిరి.

స్థానిక పాలనశాఖ కార్యదర్శి శ్రీ కె శివానందంగారు మదరాసు, ప్రభుత్వ స్థానిక పాలన కార్యదర్శిగ చార్జీతీసుకొనిరి.

మదరాసు మార్కెట్టు

మదరాసు, ఆగస్టు 1.

బంగారు - వెండి (ముగింపుధర - సాయం 6-30 గంటలకు)	
సవరన్ చిల్లరధర (అమ్మకపు పన్నుతో సహా)	74-6-0
పెట్లా బంగారు	114-0-0
మూస బంగారు	111-12 0
వెండి 100 తులాలు	164-0-0
వెండి ఒక తులం	1-11-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 3:

అక్టోబర్	29 64/29.65	డిశంబరు 29 59/29 59
మార్చి	29,56/29.56	మే 29 43/
నా. జూలై	28 78/28.78	అక్టోబర్ 26 73/బిడ్ 26 75
అస్కడ్	డిశంబరు25.61	బిడ్ 26.63 అస్కడ్.
మిడ్లింగ్	హోజరు	32.40
అక్టోబర్	(గరిష్ఠధర)	29.65
	(కనిష్ఠధర)	29.58

గోద్రెజ్ వత్తిమ టాయిలెట్ సబ్బులు

Godrej రిజిస్టర్డు Vatni యింకా విక్స్ (దేవి) మాత్యుంగామియొక్క

యితర రకపు సబ్బులు యివ్వలేని గుణములు యీ సబ్బుయందు వలవు యీ పద్దమైన ఆకు పచ్చని సబ్బు, యీ రోజుననే వాడి—ఆనందించండి—దీని సువాసన చివరవరకు వుంటుంది—పని బిడ్డల చర్మములకు కూడా, శాంతిని, పరిశుభ్రతను, అందమును యిచ్చి, 'వాటిక్' వలె పని చేయును



6 అణాలు

అది సాటిలేని విలువగల స్వదేశీ సబ్బు

గోద్రెజ్ సోప్సు, లిమిటెడ్, మద్రాసు: 164. ద్రావిడ్

మరికొన్ని ప్రసిద్ధమైన గోద్రెజ్ సబ్బులు
నెం. 1 నెం. 2 శాండల్ లింగా (దేవ)
ఎస్ షేవింగ్‌స్టిక్ షేవింగ్ కాంపౌండ్
యింకా, గ్లిసరిన్, తలపాని, ఉడుకోలోన్
నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైన దనియు, జంతువుల క్రొవ్వు చేరలేదనియు, గ్యారంటీ యివ్వబడియున్నది.

బంగారం ఉచితము

మేము అమెరికన్ న్యూగోల్డు ఆభరణాల శాంపిల్ సెట్టు తయారుచేశాము. ఈ శాంపిల్ సెట్టులో 2 జతల డైమండ్ కట్ గాజులు, గ్రాత్తడి డైమండులో ఒక మెడగొలుసు, ఒక జత చెవులపోగులు, బొంబాయి ఫ్యాషన్ 2 వుంగరాలు వున్నవి. ఈ శాంపిల్ సెట్టుతో 3 తులాల న్యూగోల్డు ఉచితముగా పంపబడుతుంది. ఉచిత బంగారానికి శాంపిల్ సెట్టుకు నేడే వ్రాయండి. జాబులు యింగ్లీషులో వ్రాయాలి. 2 (2-175)
Imperial Corporation, Halka No. 22, (ANM) AMRITSAR.

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథ కవి రచించిన ఉత్తమ ద్విపదకావ్యము. డాక్టరు చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్ష, పురాతన, వార మహిమ, పర్వతమంత్ర అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత నిడ్డవ్యముగ ఈగ్రంథము ఇదివర కెవ్వరును ప్రచురించియుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన వీరికగూడ కలదు. వెల రు, 5/- (ప్యాకింగు, పోస్టేజి రు. 1-4-0
ఆంధ్రగ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు.

విూ సామాన్లు క్షేమంగా రవాణా అవటానికి



ప్రార్థనతో పనిలేదు.

"ధరణిప్రజ లూహచేసెడి దానికన్న
పెక్కు విషయాలం బ్రార్థన చక్కబరచు."

బెనన్ మహాకవి పై విధంగా వ్రాసినప్పుడు, రైలుమీద పంపేసామాన్లు భద్రంగా రవాణా అవటమన్న విషయం నిశ్చయంగా అతడి మనసులో ఉండియుండగు రైలుమీద పంపే సామాన్లు చేరవలసినవారికి సరైన వేళకు సరైనస్థితిలో నిశ్చయంగా చేరాలంటే అది వాంఛామాత్రంచే కాదు, ప్యాక్ లేదిల్. మార్కు శ్రద్ధతీసికొనడంవల్ల సాధ్యపడుతుంది.

విూ సామాన్లకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధ ఇవ్వండి

భారత ప్రభుత్వపు రైల్వేలచే ప్రకటింపబడినది

RG ASP

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika, Press
No 7, Thambu Chetty St., G. T. Madras.